ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
సోమవారం 04, నవంబర్ 2024 16 పేజీలు



# భక్తాద్రి

## రామనామంతో మారుమోగిన భద్రగిరి

- కార్తీక మాసం సందర్భంగా గోదావరి పుణ్యస్నాన మాచరించిన భక్తజనం
- నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం
- సకల సౌకర్యాలు కల్పించిన దేవస్థాన యంత్రాంగం
- అనునిత్యం యంత్రాంగం పనితీరును పర్యవేక్షించిన ఈవో రమాదేవి



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం ప్రారంభం, ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. ముందుగా కార్తీకమాసం సందర్భంగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానమాచరించారు. అనంతరం దేవస్థాన ఉపాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి

2 లో..

# రాన్నున్న నాలుగేళ్లలో.. 20 లక్షల ఇళ్లు



- తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేది కాంగ్రెస్సే..
- స్మార్ట్ కార్డ్ ద్వారా త్వరలో పథకాలు అమలు
- ఇల్లందు నియోజకవర్గంలో రూ.125 నుంచి 150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- గడిచిన పదేండ్లలో బీఆర్ఎస్ ప్రజలకు చేసింది శూన్యం
- ఇల్లందు మార్కెట్ కమిటీ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం
- పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు

ఇల్లందు, ప్రభాతవార్త

2వ పేజీలో...




16వ పేజీలో...

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

- పోటీలను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్

## అవినీతి చట్రంలో చిక్కిన రూరల్ డిసిసిబి...!

ప్రస్తుత మేనేజర్‌పై ఉన్నతాధికారులకు చేరిన ఫిర్యాదులు

ఇతనిపై కూడా వేటు తప్పదా...?

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:
బ్యాంకు సొమ్ముకు కాపలాదారుగా ఉండాల్సిన మేనేజరే అప్పు తీసుకున్న వాడు ఆ సొమ్మును ఎగగొటే దొడ్డిదారిని చూపి స్తాడా...! నేను చెప్పినట్లుచస్తే మీరు

2లో..



- తెలంగాణ హాకీలో శృతిమించిన రాజకీయాలు
- అయినవారికి అందలం.. అర్హులకు మొండిచేయి
- సెలక్షన్‌కి రాకున్నా క్యాంపులో చోటు...
- ఆట రాకున్నా.. కావాల్సిన వారికే క్యాంప్
- ప్రతిభ అక్కర్లేదు.. పాలిటిక్స్ చాలు...
- మా ఇష్టం అంటున్న రాష్ట్ర కార్యదర్శిభీమ్‌సింగ్
- తీరు మార్చుకోకపోతే రాష్ట్రంలో ఆట కనుమరుగే

2 లో..

# తెలంగాణ హాకీలో.. గోల్‌మాల్

## జాతీయ క్రీడకు చీడ పడుతుందా!

కొత్తగూడెం టౌన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:
హాకీ సీనియర్స్ సెలక్షన్స్‌లో చాలా తప్పులు జరుగుతున్నాయని, తన ఇష్టం వచ్చినట్లుగా టీం ఎంపికలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఇమంది ఉదయ్‌కుమార్ ఆరోపిస్తున్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సీనియర్ నేషనల్‌కు సంబందించిన టీం ఎంపికలో గోల్‌మాల్ జరిగిందని సెలక్షన్‌కు రాని వారిని అసలు బాల్ హాకీస్టిక్ పట్టుకోవడం సరిగా రాని వారిని నేషనల్ టీంలోకి

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు వాచ్‌మెన్లు మృతి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:
విద్యుత్ షాక్‌తో ఇద్దరు వాచ్‌మెన్లు మృతి చెందారు. ఈ విషాదకర ఘటన మణుగూరు మండలం వాగుమల్లారం గ్రామంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. మణుగూరు మున్సిపాలిటీలోని గాంధీనగర్ గ్రామం కాళీమాత ఏరియాకు చెందిన తిగుళ్ల ఉపేందర్(46), శివలింగాపురం గ్రామానికి చెందిన బేతం రత్న(59) అనే ఇద్దరు వ్యక్తులు మండలంలోని వాగుమల్లారం గ్రామంలో గల గ్రేస్ మిషన్ హైస్కూల్ నందు వాచ్‌మెన్లుగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం ఇద్దరు కలిసి స్కూల్‌లోపల గోడ పక్కన జెండాలతో అమర్చిన ఐరన్ పైపులను తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు ఐరన్ పైపుకు హైటెన్షన్ విద్యుత్ తీగలు తగలడంతో విద్యుత్ షాక్ కొట్టి ఇద్దరు అక్కడిక్కడే మృతి చెందారు. విద్యుత్ షాక్ వలన



2వ పేజీలో...

# భక్తాద్రి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఆలయంలోని పరమ శివుడుని దర్శించి తరించారు. అనంతరం భద్రాద్రి రామయ్య దర్శనార్థం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులకు అభిషేకాన్ని నిర్వహించి స్వర్ణకవచాలతో అలంకరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులలో శ్రీస్వామి వారిని ఆవాహనం చేసి భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంక ల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం, శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయాలైన భద్రమహర్షి స్వామి వారి సన్నిధిని, శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని, ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్య లు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. భక్తులందరికి సరిపడా లడ్డూ, పులిహోర ప్రసాదాలను అందుబాటులో ఉంచారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలంను కేటాయించి, వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

# తెలంగాణ హాకీలో అంతా గోల్‌మాల్

**(మొదటి పేజీ తరువాయి..)**

తీసుకున్నారని అన్నారు. ఇది తెలంగాణ హాకీకి సరైన పద్ధతి కాదని, ఈ రకమైన రాజకీయ జోక్యంతో నిజమైన క్రీడాకారులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. మన దేశానికి గర్వకారణమైన హాకీ క్రీడకు తెలంగాణలో చీడపడుతుందని క్రీడాకారులు, క్రీడాభిమానులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే నిజమేనేమో అనిపిస్తుంది. అసలే ప్రభుత్వాల ఆదరణ అంతంత మాత్రమే క్రీడలకు లభిస్తూ ఉందని, మనదేశానికి వెన్నెముక యువతే అని అందరికీ తెలిసిన విషయమే అటువంటి యువత పెడదోవ పట్టకుండా అన్ని రకాల క్రీడలు మానసికంగా శారీరకంగా రేపటి తరాన్ని తీర్చిదిద్దుతున్నాయి. కానీ రాజకీయ జోక్యాలతో ఆదరణ లేని నిధులతో క్రీడలు కనుమరుగయ్యే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే తెలంగాణ హాకీలో రాజకీయాలు శృతిమించి పోతున్నాయి అని పలువురు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరం నూతనంగా ఏర్పడిన కార్యవర్గం అర్హులైన క్రీడాకారులకు అన్యాయం చేస్తూ, భవన పరులకు అందలం వేస్తునర్నారు అని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గత ఏడాది వరకు ట్రిపుల్ ఒలంపియన్, పద్మశ్రీ ముఖేష్ కుమార్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించి అందులో ప్రతిభ కనపర్చిన క్రీడాకారులను ఎంపిక చేసే సంప్రదాయం ఉండేది. కానీ ప్రస్తుతం ఉన్నటువంటి కార్యవర్గం ఇప్పటి వరకు ఒక్క కేటగిరిలో కూడా పోటీలను నిర్వహించకుండా కేవలం ఎంపికలతో మమా అనిపించారు. ఎంపికలలో సైతం అర్హులకు మొండిచేయి చూపిస్తూ తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పిల్లలకు మాత్రం అధిక ప్రాధాన్యత ఇస్తూన్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్రీడా పోటీలు నిర్వహించి ఉంటే ప్రతీ క్రీడాకారుడు తమ ప్రతిభను చాటుకునేందుకు అవకాశం ఉంటుందని, అలా కాకుండా కేవలం ఎంపికలు మాత్రమే నిర్వహించడం వల్ల చాలా మంది అర్హులైన క్రీడాకారులకు అవకావం లేకుండా పోతోందని పలువురు క్రీడాకారులు వాపోతున్నారు.

**– సీనియర్ సెలక్షన్స్‌లో అన్ని తప్పులే: ఇమంది ఉదయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు**

సీనియర్ సేఎలక్షన్స్‌లో చాలా అవకతవకలు చోటు చేసుకున్నాయి. సీనియర్ నేషనల్ హాకీ సెలక్షన్స్‌కు గత నెల ఆరవ తేదీన హైదరాబాద్ సెలక్షన్స్‌కు 90 మందికి పైగా చేరుకున్నారు ఆటగాళ్లు. తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన వారందరిలో 25 మంది హైదరాబాద్ క్యాంపునకు సెలెక్ట్ అయ్యారు. అందులో 18 మందిని నేషనల్ టీంకు ఎంపిక చేశారు. అంతా గోల్‌మాల్‌గానే ఎంపిక జరిగింది. అన్యాయంగా ఒక్క హైదరాబాద్ నుంచే ఏడుగురిని ఎంపిక చేయడమే కాకుండా సెలక్షన్ కే హాజరుకాని వారికి 25 మంది ఉండే క్యాంపులో చోటు దక్కడం 18 మంది టీం నేషనల్‌లో సెలక్ట్ అయిపోవడం చూస్తుంటే ఎంపికలో ఎంత పారదర్శకత పాటించారు అర్థం అయిపోతుంది. ఒక జిల్లా హాకీఅసోసియేషన్ సెక్రటరీ కొడుకు హాకీ స్టిక్, బాల్ సరిగా పట్టుకోవడం రాకపోయినా సెలెక్ట్ చేశారు. ఫిట్నెస్ సరిగా లేదని వంకతో కావాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి వచ్చిన ఏకైక క్రీడాకా రుడికి అన్యాయం చేస్తున్నారు. గతంలో మా క్రీడాకారుడు సీనియర్ నేషన ల్‌కు ఎంపిక అయిన కానీ మ్యాచ్ క్యాన్సిల్ కావడంతో అవకాశం చేజారి పోయింది. ఇప్పుడు మరోసారి ఫిట్నెస్ వంకతో అన్యాయం చేస్తే సహించేది లేదు. రూల్ ఈజ్ రూల్... రూల్ ఫర్ ఆల్ అన్నట్లుగా ఎంపిక ఉండాలి.

**– అసలు టీం ఎంపికలో పారదర్శకత లేదు**

సెలక్షన్స్ పారదర్శకత తోటే నిర్వహించామని రాష్ట్ర కార్యదర్శి భీమ్‌సింగ్ చెప్తున్నా కానీ రాష్ట్ర హాకీ అసోసియేషన్ మొదటి నుంచి వివాదాలను మూటగట్టుకుంటూనే ఉంది. ఏడాది కాలం నుంచి ఎక్కడ టోర్నమెంట్స్‌ను నిర్వహించలేదు. సీనియర్ హాకీ టోర్నమెంట్ నిర్వహించేందుకు తెలంగాణలో ఏ జిల్లాలో ముందుకు వస్తాయని అడిగిన నేపద్యంలో ఆదిలాబాద్ జిల్లా ముందుకు వచ్చినా కానీ హైదరాబాద్‌లోనే జరుపుతామంటూ రాష్ట్ర కమిటీ చెప్పడం చూస్తుంటే కావాలని బీమ్‌సింగ్ తమకు సంబంధించిన వారికి సెలక్షన్ కట్టబెట్టేందుకు నిర్వహించినట్లు క్రీడాకారులు చర్చించుకుంటున్నారు.

అసలు టోర్నమెంట్ నిర్వహించకుండా 90 మందితో సెలక్షన్ ఏర్పాటు చేయడం, ఒక తప్పైతే అసలు 90 మందిలో సెలక్షన్‌ఉక రాని వ్యక్తిని క్యాంపునకు తీసుకొని ఆ టీంకు సెలెక్ట్ చేయడం, మహబూబ్‌నగర్‌కు చెందిన క్రీడాకారుడికి ఏ మాత్రం ఆట రాకున్నా లాబీయింగ్‌తో స్థానం కల్పించడం చూస్తుంటే తెలంగాణ హాకీ అసోసియేషన్ పారదర్శకత ఏ మాత్రం ఉందో అర్థం అయిపోతుందని, వెంటనే టీం ఎంపికలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది సరైన ఆటగాళ్లకు అవకాశం కల్పించాలని లేకుంటే ఇది తెలంగాణ హాకీకి మాయని మచ్చగా మిగిలిపోతుందని తెలంగాణలోని హాకీ క్రీడాకారులు వాపోతున్నారు.

# అవినీతి చట్రంలో చిక్కిన రూరల్ డిసిసిబి...!

**(మొదటి పేజీ తరువాయి..)**

తీసుకున్న మొత్తం అప్పులో సగం మాఫీ అయ్యేలా చేస్తానని, అందుకు ప్రతిఫలంగా 60లక్షలు ఖరీదు చేసే ఒక ప్లాట్ తన పేర రిజిస్ట్రర్ చేయాలంటూ బ్యాంకు మేనేజరు అన్నాడట. ఇది కంచచేను మేయడం కాకపోతే మరి ఏమిటి.. అంటే అప్పు తీసుకున్న వారు లేదా షూరిటీదారుడు మేనేజర్ కోరిన విధంగా చేస్తే బ్యాంకు సొమ్ములో సగం బ్యాంకు మేనేజర్ దొడ్డిదారున మాఫీ పేరుతో బ్యాంకుకు రాకుండా చేస్తాడు అనుకోవచ్చా.. బ్యాంకుకు సంబంధించిన ప్రతి పైసాను రికవరీ చేయాల్సిన మేనేజరే ఇలాంటి తప్పుడు పద్ధతుల్లో బ్యాంకులకు టోపీ పెట్టే సూచనలు చేస్తుంటే ఆ బ్యాంకులు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయనే చర్చ సర్వత్రా జరుగుతుంది. ఇప్పటికే ఈ బ్రాంచ్‌లో గతంలో పనిచేసిన ఒక మేనేజరు అవినీతి ఆరోపణలతో ఇటీవలే సస్పెన్షన్‌కు గురయ్యాడు. ఇప్పుడు తాజా మేనేజరు వంతు వచ్చింది. ఒక షూరిటీ దారుడు నుంచి ఉన్నతాధికారులకు సదరు తాజా మేనేజర్‌పై లిఖితపూర్వక ఫిర్యాదు వెళ్లింది. ఆ ఫిర్యాదులో చేసిన ఆరోపణలకు సంబంధించి అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని ఫిర్యాదుదారుడు గంట పదంగా చెబుతున్నాడు. అతనిపై విచారణ జరపాల్సిందేనని పట్టుబడుతున్నాడు. సహకార బ్యాంకుల్లో పనిచేసే కొంత మంది మేనేజర్లపై భారీ అవినీతి ఆరోపణలు రావడం వారు శాఖపరమైన చర్యలకు గురికావడం, తిరిగి మళ్లీ పోస్టుల్లోకి రావడం ఇదంతా షరా మాములుగా జరుగుతోంది. ఇటీవల రూరల్ డిసిసిబి మేనేజర్‌గా పనిచేసి వెళ్లిన ఉపేంద్రనాథ్‌పై సస్పెన్షన్ వేటుపడింది. ఇప్పుడు తాజాగా వస్తున్న ఆరోపణలు ఫిర్యాదులను బట్టి చూస్తే ఇప్పుడున్న కొత్త మేనేజర్ కూడా సత్యవంతుడు ఏమీకాదు, ఆయన కూడా బ్యాంకు సొమ్మును రికవరీ చేయడం కాకుండా ఆ సొమ్ములో కొంత మాఫీ చేయించి దానికి ప్రతిఫలంగా, సొంత లాభం కోసం పనిచేస్తున్నాడని చర్చ జరుగుతోంది. అప్పుదారుల నుంచి భూములు రాయించుకొని డబ్బు సంపాదించాలని స్వార్ధంతో పనిచేస్తుననట్లు ప్రజలు అర్థం చేసుకునే అవకాశం ఉంది. అందుకే ఈ ఆరోపణలు వాస్తవాలు తేలాలంటే ఒక రకంగా ప్రస్తుత మేనేజరే విచారణ చేయమని ఉన్నతాధికారులను కోరుకోవాల్సిన అవసరం ఉందని కొందరు అభిప్రాయపడుతున్నారు. విచారణ జరిగితే అందులో నిజా నిజాలు తేలుతాయి. ఒక వేళ ఆరోపణలు నిజంకాదని తేలితే సదరు మేనేజరు అవినీతిపరుడు కాదనే విషయం ప్రజలకు తెలుస్తుంది. అలా జరగకపోతే కొత్త మేనేజర్ కూడా తన పవిత్రమైన మేనేజర్ పదవికి ద్రోహం చేసిన వాడని ప్రజలు అనుకోకతప్పదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రాబోయే నాలుగేళ్లలో 20లక్షల ఇండ్లు

**ఇల్లందు, ప్రభాతవార్త, అక్టోబర్ 03:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలో తెలంగాణ మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమీటి నూతన కమీటి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం తెలంగాణ మంత్రుల పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ....గత పదిఏండ్లలో పాలనలో కష్టాలను చవి చూసినమని, తెల్లరేషన్ కార్టలు ఇవ్వలేదని బీఆర్ఎస్ ప్రభుత్వన్ని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ కార్టల ద్వారా పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రైతులకు 2 లక్షలు రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 18వేల ఇచ్చి 13వేలు ఎగోట్టిందని అన్నారు. రాబోయే రోజుల్లో 20 లక్షలు ఇందిరమ్మ ఇండ్లను ఖిచ్చితంగా ఇస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్దిక ఇబ్బందులు ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకుంటామని హామి ఇచ్చారు. పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవలేదని అన్నారు. కేటీఆర్ ఇప్పుడు పాథయాత్ర చేస్తాడట ప్రజల కష్టాలను చూడలేదు ఎప్పుడు గుర్తించారు ప్రజలు అని అన్నారు. లక్ష కోట్లు దోచుకున్న విటిని ప్రతి గ్రామ పంచాయతీ కి పంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదవాడి కనీళ్ల తుడిచేది కాంగ్రెస్ ప్రభ్యుంతమేనాని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ....40 యోడ్లలో ఇల్లందు నియోజకవర్గంతో ఎంతో అనుభందం ఉందని అన్నారు. భద్రాచలం, ఇల్లందు పినపాక కు అధిక ప్రాథన్యత ఉందని అన్నారు. గ్రామాల్లో ఎర్ర బాలుబు లేదు నేడు ప్రతి గ్రామానికి కరెంట్ వచ్చిందని, వాటి ఏర్పాటుకు ఎంతో కృషి చేశామని అన్నారు. 331 కోట్ల ఎల్ డబ్ల్యుయూ నిధుల తో ఏజెన్సిలో గ్రామాలను అభివృది చేసినం అన్నారు. రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే అని అన్నారు. సన్న వడ్లకు 500 బోసస్ ఇస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయుల్ ఫామ్ సాగు విస్తీర్ణ పెంచాలని అన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఆయుల్ ఫామ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మార్కెట్ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానాని తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.... ఇందిరమ్మ ఇండ్లు రాజమ్మఉలో రైతులకు ఇచ్చిన అమలు చేయం జరుగుతుందని అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 5వేల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పొంగులేటి హామి ఇచ్చారని తెలపారు. మువ్వా విజయ బాబు మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో రాని మెజారీటి ఇల్లందు వచ్చిందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ప్రజలు ఆదరించారని అన్నారు. వైరా ఎమ్మెల్యే బానోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఇల్లందుకు ఓ చరిత్ర ఉందని అన్నారు . గత ప్రభుత్వం రాష్ట్రన్ని అప్పులు పాలు చేసిందని అన్నారు. వరంగల్ సభ ద్వారా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, రైతు రుణామాఫీ చేస్తామని డిక్లరేషన్ ఇచ్చుమని చేశామని అన్నారు. 18వేల కోట్ల రుణ మాఫీ కి కేటాయించారని సీఎం రేవంత్‌రెడ్డి అని అన్నారు. పాయం మట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు సబ్సీడీ ఎరువులు అందయాని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా ఆరు గ్యారెంటిలు అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వన్ని విమర్శించిన వారికి తగిన బుద్ది చేబుతామని అన్నారు. ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ..... గత ప్రభుత్వం హరిత హారంలో 22వేల కోట్లు తిన్నదని దాంట్లో హరిష్‌రావు పాత్రనే ఉందని ఆరోపించారు. తెలంగాణ పోరాటంలో కేటీఆర్ ఎక్కడ లేడని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యసాయ కమీషన్ రాష్ట్ర కమీటి సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారయణ, ఇల్లందు మున్సిపాల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఇద్దరు వాచ్‌మెన్లు మృతి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉపేందర్ తల బాగం, చేతులు కాలిపోయాయి. ఈ విషయం తెలిసిన వెంటనే మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాల వద్ద కన్నీరు మున్నీరుగా విలపించారు. అక్కడ ఉన్న విద్యార్థులు ప్రమాదాన్ని చూసి భయంతో వణికి పోయినట్లు స్కూల్, హస్టల్ సిబ్బంది తెలిపారు. మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు ఘటన స్థలం వద్ద మృతదేహాలను పరిశీలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించినట్లు తెలిపారు.

**– మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం, పలు పార్టీల నాయకులు**

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యా చారితో పాటు మండలంలోని పలు రాజకీయ పార్టీల నాయకులు ఆదివారం గ్రేస్ మిషన్ హైస్కూల్‌లో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన వాచ్‌మెన్లు తిగుళ్ల ఉపేందర్, బేతం రత్నం మృతదేహాలను పరిశీలించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అఖిల పక్ష పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన వరికోతలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో సాగు చేస్తున్న వరి పొలం కోతకు రావడంతో ఆదివారం వరికోతలు ప్రారంభమయ్యాయి. వాతావరణంలో మార్పులు రావడంతో వర్షం జల్లులు పడడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలోనే బురదగా ఉన్న వరిపొలంలో వరి కోతను కోయడానికి చైన్‌తో కూడిన వరి కోతమిషన్‌లు కొంతమంది రైతులు తెప్పించి వరి కోతలు కోపిస్తున్నట్లు తెలుపుతున్నారు. ఈ వరికోతలు సుమారు 20 నుంచి 30 రోజుల వరకు పడుతుందని పలు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ గ్రామానికి ఆ గ్రామంలో ప్రారంభించి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## సీతారామ ద్వారా భద్రాద్రి జిల్లాకు సాగునీరు అందజేయాలి



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:*

సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి జిల్లాకు సాగు నీరు అందజేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున్‌రావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో అసెంబ్లీ అధ్యక్షులు పడమటి సత్యవరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ అసెంబ్లీ కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అశ్వాపురం మండలం నందు నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు వల్ల జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం శ్రమించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రీడిజైన్ చేసి ఖమ్మం జిల్లాకు ప్రయోజన కలిగిస్తుందన్నారు. అనంతరం పినపాక నియోజకవర్గం బీఎస్పీ ఉపాధ్యక్షుడిగా కొప్పెర మహేష్, ప్రధాన కార్యదర్శిగా కాగితాల శ్రీనివాస్, కార్యదర్శిగా పరాల్ల గౌతమ్, కోశాధికారిగా జెట్టి నాగార్జున్‌ను నిమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం మణుగూరు మండలం విఠల్‌రావునగర్‌లో ఆనారోగ్యతో మృతి చెందిన అంగన్వాడీ టీచర్ డి. మల్లేశ్వరి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిర్నాకీ నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి మృతికి సంతాపం



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్03:*

మణుగూరు మండలం విఠల్‌రావునగర్‌లో ఆనారోగ్యంతో మృతిచెందిన అంగన్వాడీ టీచర్ డి. మల్లేశ్వరి మృతదేహాన్ని ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, జిల్లా మహిళా సమైఖ్య అధ్యక్షురాలు మున్నా లక్ష్మీకుమారిలు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. అనంతరం మృతురాలు కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ, ఏఐటయూసీ నాయకులు లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, సర్వర్, సీతారాములు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి చేయూత

*వలిగొండ ప్రభాతవార్త:*

వలిగొండ గ్రామపంచాయతీలో కార్మికునిగా పని చేస్తున్న పల్లెర్ల యాదయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా స్థానిక భాస్కర్ మెడికల్ షాపు యజమాని కొండురు భాస్కర్ ఆదివారం అతని కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.5వేల ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల రాజు, లక్ష్మయ్య, సుధాకర్, మత్సగిరి, సహదేవ్, పెంటయ్య, కాసుల వెంకన్న, కొండూరు సాయి, నాగరాజు, పాల్గొన్నారు.

## స్నేహితునికి యువశక్తి యూత్ సాయం



*కొణిజర్ల,నవంబర్ 3, ప్రభాతవార్త :*

మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు (ఎలక్ట్రిషన్) నాగుల్ మీరా గత శుక్రవారం స్థానిక గ్రామంలో వీధిలైట్లు వేస్తుండగా షార్ట్ సర్క్యూట్‌కి గురై గాయాలపాలైన విషం విధితమే. ఈ విషయంపై ఆదివారం స్థానిక రావేళ్ళనగర్ యువశక్తి యూత్ సభ్యులందరూ మాట్లాడుతూ.... గ్రామంలో తోటి స్నేహితుడు యువ ఎలక్ట్రీషియన్ కరెంట్ షాక్‌కు గురవడం బాధాకరమని తెలిపి, ఎలక్ట్రిషన్ సమస్యపై పరిష్కరించే చురుకైన మంచి వ్యక్తి అని కొనియాడి దేవుని దయతో ప్రాణాపాయం నుండి తప్పించబడ్డానని, అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని చెప్పి ఆర్ధిక సహాయం అంధించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్బంగా బాధిత స్నేహితుడు నాగుల్ మాట్లాడుతూ.... సాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోచిన్నమునగాల కాంగ్రెస్ నాయకులు పాపగంటి చిన్నబాబు, ఎమ్మార్పిఎస్ నాయకులు ఇలారపు మురళి, టీచర్లు పాపగంటి జయకుమార్, పాపగంటి చందు, సురక్ష, హెల్ప్ లైన్ ట్రస్ట్ అధ్యక్షులు పాపగంటి నాగేశ్వరరావు, యూత్ సభ్యులు పాపగంటి అనిల్‌కుమార్, పాపగంటి వెంకటేష్, పాపగంటి కోటేశ్వరరావు, కాంపల్లి శ్రీను, పాపగంటి స్టాలిన్, సూరపల్లి సురేష్, విజయ్, నాదెండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసె దగ్ధం





*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 3 ప్రభాతవార్త:*

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధమైన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని మొద్దులమడ గ్రామంలో కాక వజ్రమ్మ అనే మహిళకు చెందిన పూరి గుడిసెలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో పూరిగుడిసె దగ్ధం కాగా అందులో గల గృహోపకరణలు, వస్తువులు, ఇతర సామగ్రి కాలిబూడిదయ్యాయి.

## కామేపల్లిలో సాంప్రదాయ బద్దంగా సమాధుల పండుగ




*కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లిలో సమాధుల పండుగను క్రైస్తవ సోదరులు సాంప్రదాయ బద్దంగా,అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ ప్రాధాన్యతను కారేపల్లి విచారణ గురువులు వినయ్ క్రైస్తవ సోదరులకు వివరించారు.మృతి చెందిన చిలుముల బిక్షం (ప్రకాశం), మంగమ్మ దంపతుల ఆత్మ శాంతికై కుటుంబీకులతో కలిసి ప్రార్దన నిర్వహించారు.ా ప్రతి సమాధి వద్దకు వెళ్ళి మృతి చెందిన వారి ఆత్మ శాంతికై కుటుంబీకులతో కలసి ప్రార్దన నిర్వహించారు.క్యాండిల్స్ వెలిగించి ప్రార్దనలు నిర్వహించారు.వారి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మృతుల కుటుంబ సభ్యుల మనోధైర్యం కొరకు కూడా ప్రార్ధన చేశారు.ఈ పండుగలో పంతులు శీలపాక వీరభద్రం, బాలు, చిలుముల శ్రీనివాస్,సర్వయ్య, రమేష్,ఉపేంద్రమ్మ, రీనా,మార్కపూడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మార్కపూడి నాగలక్ష్మి సమాధి వద్ద వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రార్ధన చేయడం జరిగింది.

# నేరాలు-దారుణాలు

## వార్డు ఆఫీసర్ సైదులు చికిత్స పొందుతూ మృతి

*వైరా, నవంబర్03,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న సైదులు ఆదివారం ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఇటీవల వైరా మండలం రెబ్బవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆయన ఖమ్మంలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. వార్డులు ఆఫీసర్‌గా ఉన్న సైదులు మృతి చెందిన విషయం తెలుసుకున్న వార్డు అధికారులు, మున్సిపాల్ కమీషనర్ వేణు, మున్సిపాల్‌చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ సీతారాములుతో పాటు పలువురు నివాళులు అర్పించారు.

## ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లుగా మాలోత్ బావ్‌సింగ్, గుగులోత్ గబ్రునాయక్

*కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*





కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావ్‌సింగ్, లాల్యాతండాకు చెందిన మద్దులపల్లి మాజీ ఎంపీటీసీ గుగులోత్ గబ్రునాయక్ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమితులైయ్యారు.తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సమక్షంలో వారు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు.తమను డైరెక్టర్లుగా నియమించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.మార్కెట్ కమిటీ అభివృద్ధికి, రైతులకు ప్రభుత్వ పరంగా మెరుగైన సేవలు అందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి డైరెక్టర్ పదవికి వన్నెతెస్తామని స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.డైరెక్టర్లుగా నియమితులైన బావ్‌సింగ్, గబ్రు నాయక్ లను మంత్రులు పొంగులేటి, తుమ్మల,ఎమ్మెల్యే కోరం కనకయ్య, అగ్రికల్చర్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డిలు అభినంధించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,సునీత లక్ష్మీనారాయణ, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు దేవెండ్ల రామకృష్ణ, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, యువజన కాంగ్రెస్ నాయకులు బోడ రాజేష్, గుగులోత్ గోపినాయక్, గుండ్ల రమేష్, గండు సాగర్, వినోద్, ఆలోత్ శివ, నల్లమోతు వెంకటనర్సయ్య, గట్టికొప్పుల నారాయణరెడ్డి, ఇమ్మడి రామనాథం, మాలోతు రామచందర్, భూక్యా శ్రీరాములు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, చామంతుల విశ్వనాథం, కిన్నెర నాగయ్య తదితరులు పాల్గొని ప్రమాణ స్వీకారం చేసిన నూతన డైరెక్టర్లను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు.






## డీఎస్సీలో కొలువులు సాధించిన వారికి సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ ఉద్యోగాలలో భాగంగా నూతనంగా కొలువులు సాధించిన సురేష్‌బాబు, సాయిరాంకృష్ణ, వినోద్‌కృష్ణలను ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన వారిని అభినందిస్తూ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో గురువులుగా తమదైన పాత్ర పోషించి సామాజాభివృద్ధికి కృషి చేస్తాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నక్కా ప్రసాద్, రజనీ టాప్ రాము, యం.డీ.నవాబ్, మల్లెల లోకేష్, విజయ్, ప్రేమ్,తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు

సారపాక, ప్రభాతవార్త ::



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో సారపాక సెంటర్‌లో పినపాక నియోజకవర్గం బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ నేతలు, ఐటీసీ టీఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కలిసి ఆదివారం జోరుగా సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను విస్తృతంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ టీడీపీ సమన్వయ కర్త పోటు రంగారావు, బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు తాళ్ళూరి జగదీశ్వరరావు, స్టేట్ సోషల్ మీడియా ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, ఐటీసీ టీఎన్‌టీయూసీ నాయకులు కనకమేడల హరిప్రసాద్, ముక్కు జీవన్‌రెడ్డి, సంజీవరావు, కుందేటి శ్రీనివాస్, కాకర్ల మౌళి, చావా రవి, మండల, జిల్లా నాయకులు నెట్టెం భాస్కరరావు, కాకర్ల సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నెట్టెం చలపతిరావు, చావా మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

### -సర్వం కోల్పోయిన బాధిత కుటుంబం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పాతనారాయణరావుపేట గ్రామానికి చెందిన కూరం ప్రసాద్ అనే వ్యక్తికి చెందిన పూరిళ్ళు ఆదివారం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంబవించి పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో విద్యుత్ షాట్‌సర్క్యూట్‌వల్ల మంటలు చెలరేగి పూరిళ్ల అగ్నిప్రమాదానికి గురైంది. దీంతో ఇంట్లో ధాన్యం, నగదు, వస్తువులు, దుస్తులు, ప్రభుత్వంచే జారీ చేసిన గుర్తింపు కార్డులు, పట్టాదారుపాస్‌పుస్తకాలు అగ్నిప్రమాదంలో దగ్ధమై బూడిద అయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.3లక్షలు ఆస్తి నష్టం సంబవించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్

### -బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధినే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



అమలు కానీ 420 వాగ్ధానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. మండల పరిధిలోని నడికుడి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో దుమ్ముగూడెం మండలం బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రేగా కాంతారావు పాల్గొని మాట్లాడుతూ ... భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విచ్చిన్నం చేస్తుందని, తెలంగాణ నుంచి కేసీఆర్ పేరును ఎవ్వరూ విడదీయలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మానే రామకృష్ణ, సాగి శ్రీనివాసరాజు, రేసు లక్ష్మి, కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, బొల్లి వెంకట్‌రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ సభ్యులు యూనియన్ అభివృద్ధికి తమవంతుగా కృషి చేయాలని, ప్రతి నెల నెలవారీ సభ్యత్వం రుసుమును చెల్లించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు అన్నారు. తెలంగాణ ప్రైవేటు టెక్నీషియన్ అండ్ ఫెడరేషన్ దుమ్ముగూడెం మండల కమిటీ సమావేశం ములకపాడు గ్రామంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ ... ప్రతి సభ్యుడు లేబర్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, యూనియన్ నియమ నిబంధనలను పాటించాలని ఆయన తెలిపారు. భద్రాచలంకు చెందిన మహేంద్ర ఎలక్ట్రికల్ యజమాని, యూనియన్ సభ్యులకు 2116ల నగదు, టూల్‌కిట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యక్షుడు బిలపాటి రాజు, కోశాధికారి ముక్కెర రాంబాబు, నిట్టా అబ్బులు, పూనెం ప్రభాకర్, ముక్కెర పృధ్వీ, సాంబ, రంజిత్,పుష్పరాజు, రాజు, భద్రం, కమల్, శివ, గోపి, పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులు అర్పించిన రేగా

చర్ల, ప్రభాతవార్త:



చర్ల పట్టణంలోని సీఆర్ కాలనీలో అనారోగ్యంతో మృతిచెందిన పొదిళ్ళ ప్రవళిక మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదివారం సందర్శించి నివాళులు అర్పించారు. ప్రవళిక కుటుంబానికి తన ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. రేగా వెంట ఆ పార్టీ నాయకులు మానె రామకృష్ణ, మండల మాజీ అధ్యక్ష, కార్యదర్శులు సోయం రాజారావు, పోలిక లంకరాజు, మండల నాయకులు దొడ్డి తాతారావు, సయ్యద్‌అజీత్, కాకి అనిల్, పంజా రాజు, కొప్పుల నిరంజన్, ఎన్నమూరు సృజన్ పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల, ప్రభాతవార్త :



మీ కోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిరుపేదలకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 153వ వారంకు చేరుకుంది. ఈ ఆదివారం ముమ్మడివరం బాలయోగీశ్వరుల జన్మదినం సందర్భంగా రౌతు నర్సింహారావు, సివిల్‌కాంట్రాక్టర్ భద్రాచలం అభిశ్రీ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు సిద్ధి శేఖర్, రాజేశ్వరిల ఆర్థిక సహాయంతో 400ల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. ఈ మహత్కార్యానికి ప్రతీ ఒక్కరూ తమ శుభాకార్యాల సందర్భంగా ముందుకొచ్చి చేయూత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, అన్నదాతల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## వరంగల్‌ను రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు చర్యలు

### -రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



ప్రభాతవార్త- సుబేదారి:

వరంగల్ మహానగరాన్ని రెండవ రాజదానిగా అభివృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి పొంగేటేటి శ్రీనివాస్‌రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, కేటిఆర్ నాగరాజు, వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డా.సత్యశారద, పి.ప్రావీణ్యతో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళిబండ్ సుందరీకరణ పనులను, భద్రకాళి మాడ విధులను పరిశీలించి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలి అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం 158 కోట్లు మంజూరు చేసిందని, బొంది వాగు నాలా భద్రకాళి నాలా భద్రకాళి క్యాప్మెంట్ ఏరియాలలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్‌ను మంత్రి పరిశీలించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకొని సమర్ధవంతంగా ఆయా పనులు నిర్వహించుటకు మంత్రి తగు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన భద్రకాళి అమ్మవారి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి నిజాంబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని, ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, కూడా పీవో అజిత్‌రెడ్డి, జీడబ్ల్యూఎంసి ఎస్.ఈ. ప్రవీణ్‌చంద్ర, ఈఈలు భీంరావు, సంతోష్‌బాబు, సీతారాం, ఇరిగేషన్ కూడా, జీడబ్ల్యూఎంసీ రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెస్ ఛార్జీల పెంపు పట్ల విద్యార్థినుల హర్షం



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*
గురుకుల వసతి గృహాల విద్యార్థినులకు మెస్ ఛార్జీల పెంపు పట్ల కొత్తగూడెం మండల పరిధిలోని గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రమ్మ, అధ్యాపక బృందం, విద్యార్థినులు శనివారం హర్షం వ్యక్తం చేశారు. మెస్ ఛార్జీలు పెంపు కోసం గత ఏడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని, గురుకుల హాస్టళ్లలో దాదాపు 40 శాతం మెస్ ఛార్జీల పెంపును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు శనివారం కొత్తగూడెం గురుకుల పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడతూ... ఈ మెస్ ఛార్జీల పెంపుతో 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు నెలకి రూ.1300, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ.1540, ఇంటర్మీడియట్‌కు రూ.2100 పెంచడం ద్వారా విద్యార్థులకు సరైన పౌష్టికాహారాన్ని అందించగలుగుతామని అన్నారు.

## కులగణనలో ప్రజలను చైతన్యపరుచాలి

### -టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్

*మహబూబాబాద్,నవంబర్3,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణలో భాగంగా ప్రజలను చైతన్యపరుచాలని వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులను టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ కోరారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే, ఎంపి, ప్రభుత్వ విప్, తెలంగాణ గిరిజన కార్పోరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ ఆదేశాల మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ ఏఐసిసి జాతీయ నాయకులు రాహుల్‌గాంధీ సంగారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమగ్ర కుల గణన చేపడుతామన్న హామి మేరకు తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ఈ నెల 6నుండి 30వరకు కులగణన చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా గిరిజన లంబాడిలు, కోయలు, చెంచులు, ఎరుకల, యానాది, ఇతర గిరిజన తెగలు విదిగా ఈ కులగణనలో పాల్గొని వచ్చినటువంటి అధికారులకు తమ సమాచారాన్ని, తమ కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలియజేయాలని అన్నారు. నిరక్ష్యరాస్యులైన గిరిజన తెగలను వివిధ గిరిజన సంఘాలు చైతన్యపరుచాలని తెలిపారు.

## ప్రజాపోరాటాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,నవంబర్3,ప్రభాతవార్త:*
మున్సిపాలిటి పరిధిలోని కనకయ్యనగర్ కాలనీకి చెందిన పది కుటుంబాలు ఆదివారం సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి(చంద్రన్నవర్గం) పార్టీలో చేరారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.కె మదార్, జిల్లా నాయకులు ఎస్.కె బాబన్నలు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. మా పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలు, ప్రజల సమస్యలపై చేస్తున్న ఆందోళన కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. నవంబర్ 1 నుండి 9వరకు గ్రామగ్రామాన జరిగే అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అదేవిధంగా ఈనెల 10న హైద్రాబాద్‌లో జరిగే చంద్రపుల్లారెడ్డి వర్ధంతి సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మండలంలో మరోవ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు

*చంద్రుగొండ, నవంబర్ 3 - ప్రభాతవార్త:*



మండలంలో మిస్సింగ్ కేసులు వరుసగా నమోదు కావడం.. కారణం ఏదైనా మండల ప్రజలను కలవర పెడుతోంది. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం అంబేద్కర్‌నగర్ ఎస్సీ కాలనీకి చెందిన బడుగు చిన్న ఎల్లయ్య మిస్సింగ్ కేసు ఆదివారం నమోదు అయినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. ఎల్లయ్య గత నెల 31వ తేదీన ఇంట్లో కుటుంబ కలహాల నేపద్యంలో ఘర్షణ పడగా భార్యపై అలిగి ఎవరికీ చెప్పకుండా రాత్రి పది గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు ఇళ్లల్లో వెతికిన ఆచూకీ తెలియకపోవడంతో ఆదివారం ఎల్లయ్య భార్య పార్వతి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసినట్లు ఎస్సై గంజి స్వప్న తెలిపారు. ఇదిలా ఉండగా ఎల్లయ్య అదే రోజు రాత్రి వీఎంబంజర్‌లో తన స్నేహితుడు ఇంట్లో ఉండి ఒకటో తేదీన సాయంత్రం వరకు ఉన్నట్లు సమాచారం. అక్కడ నుంచి హైదరాబాద్‌లో తలదాచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా గత మూడు రోజులలో రెండు మిస్సింగ్ కేసులు మండలంలో నమోదు కావడం గమనార్హం. తమ వారి ఆచూకీ తెలపాలని పోలీసులను వారి కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## షటిల్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయడం శుభపరిణామం

### - ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్



*జూలూరుపాడు, నవంబర్ 3 - ప్రభాతవార్త:*
ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరి స్వార్థం వారే చూసుకుంటున్నారని, ఎప్పుడు తాము, తమకుటుంబం, తమ పిల్లలు అని ఆలోచిస్తున్నారు తప్ప సమాజం కోసం ఎవరూ ఆలోచించడం లేదని, కానీ తమవంతు సాయంగా ఏదో ఒకటి చేయాలని కల్లోజి బ్రదర్స్ ముందుకొచ్చి ఇండోర్ షటిల్ స్టేడియంను ఏర్పాటు చేయడం అభినందనీయమని వైరా నియోజకవర్గ





ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. నియోజకవర్గంలోని జూలూరుపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పీఆర్ ఇండోర్‌షటిల్ స్టేడియంను ఆదివారం ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తమ సొంత ఖర్చులతో ఇండోర్ స్టేడియంను ఏర్పాటు చేయడం శుభపరిణామం అని, నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తాననిహామీ ఇచ్చారు. అందరూ సమాజం కోసం ఏదోఒకటి చేయాలని




అన్నారు. ఈ సందర్భంగా కల్లోజి బ్రదర్స్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మంగీలాల్, సీపీఐ పార్టీ మండల అద్యక్షుడు వెంకటేశ్వర్లు, సీపీఎం మండల అధ్యక్షుడు నరేష్, కల్లోజి శ్రీనివాస్, కొత్తగూడెం జిల్లా షటిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## మట్టి నిర్మాణాలపై ఈ నెల 5,6 తేదీల్లో శిక్షణాతరగతులు

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*




మట్టితో సంప్రదాయ కట్టడాలు, గ్రామీణ ప్రాంతాల్లో తక్కువ ఖర్చుతో పర్యావరణానికి అనుకూలంగా, మంచి మన్నిక కలిగిన నిర్మాణాలను సహాయపడటం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రామెడ్ ఎర్త్ ఫౌండేషన్, సీఎస్‌బీ పద్ధతులతో మట్టి నిర్మాణాన్ని ప్రారంభించడం జరుగుతుంది. ఈ విధానం నేర్పించేందుకు అవసరమైన మిషనరీ తెప్పించి బెంగుళూరుకు చెందిన శిక్షకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణ ద్వారా సంప్రదాయ మట్టి నిర్మాణాలకు ఆధునిక సాంకేతికతను జోడించి పటిష్టమైన చక్కటి భవనాలు నిర్మించడం సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే మంగళ, బుధవారాల్లో రెండు రోజుల శిక్షణా భద్రాచలంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో బెంగుళూరు శిక్షకులచే ట్రైనింగ్ ఉంటుందని, జిల్లాలోని ప్రతీ నియోజకవర్గం నుంచి కొంతమందిని ఎంపిక చేసి సుమారు 50 మందికి ఇంజనీరింగ్‌శాఖ, డీఆర్‌డీఏ నుంచి ఐటీఐ, విద్యాశాఖ నుంచి టీచర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తాపీ మిత్రులకు ఈ విధానం గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

## నేడు ఐడీవోసీలో ప్రజావాణి

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*
సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని, ప్రజలు తమ విజ్ఞప్తులు అందజేసేందుకు ఐడీవోసీకి వస్తారని, అందరూ అందుబాటులో ఉండాలని చెప్పారు.

## వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలో ఉన్న సర్వజ్ఞాని ప్రార్థనా సహవాసం సంఘ కాపరి, దైవ జనురాలు కస్తూరి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో బూడిదగడ్డలోని శ్రీ స్నేహలత సంధ్యలత అనాథ శరణాలయంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతీ ఏడాది ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో ఏదో ఒక విధంగా అనాథ శరణాలయానికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సదరు సమ్మేళల ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ ప్రభాతవార్త:*
భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తాలో ఆదివారం సభా స్థలాన్ని పరిశీలన చేసిన సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశం యాదవ్ మాట్లాడుతూ.. ఈనెల 9న నిర్వహించే సదర్ పండుగను జిల్లా వ్యాప్తంగా యాదవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 9న స్థానిక సాయిబాబా గుడి నుండి వినాయక చౌరస్తా వరకు భారీ ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య రాజకీయ నాయకులతో పాటు రాష్ట్ర నాయకులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, ెంకటేష్ యాదవ్, కౌన్సిలర్ ఒడిచర్ల కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## చిన్నారికి ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో చిన్నారిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన వజ్జంతి తులసి-రంజితన దంపతుల కుమార్తె స్రావిక నూతన వస్త్ర అలంకరణ ఫంక్షన్‌కి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట పిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్‌యాదవ్, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసుదన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సయ్యగౌడ్, డైరెక్టర్ కుమారస్వామి, మాజీ ఎంపిటిసి ఈర్యనాయక్, బొంత శ్రీను, కుండె కుమారస్వామి, జోరు వీరయ్యగౌడ్, మెంతుల రమేష్, వెంకనన, బక్కన్న, పోలెపల్లి భిక్షపతి తోట రాము, మాచర్ల ఎల్లగౌడ్, లక్క విజయ్, లక్కరాజు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*



గిరిజనతండా నుంచి ఎంబిబిఎస్ అర్హత సాధించిన విద్యార్థినికి సహాయం చేయవలసిందిగా సోషల్‌మీడియా ద్వారా ఎబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ద్వారా సామాజిక సోషల్ మీడియా ద్వారా గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి విద్యార్థినికి సహాయం చేసుందుకు ముందుకు వచ్చిన దొంతి మాధవరెడ్డికి ఇట్టి విషయాన్ని గిరిజన సంక్షేమ జిల్లా అధికారి దృష్టి ద్వారా ఐటిడిఏ పీవో, చిత్ర మిశ్రా ఐఏఎస్ అధికారిణి దృష్టికి తీసుకెళ్లి గిరిజన విద్యార్థినికి ఎంబిబిఎస్ విద్య అవకాశానికి సహాయం అందించిన శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డికి ఐటిడిఏ పీవో చిత్ర మిశ్రా ఐఎఎస్ మేడం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కుట్రలు తిప్పికొట్టి ఐక్యతను చాటుకోవాలి

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

వర్గీకరణ పేరుతో విడదీసే కుట్రలు జరుగుతున్నందున దళితుల ఐక్యతను చాటుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ కడారి కుమారస్వామి, కో కన్వీనర్ సాదు నర్సింగరావు ఉసిల్ల దయాకర్ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 1వ సుప్రీం కోర్టు ఆయా రాష్ట్రాలు ఎస్సీలకు వర్గీకరించుకోవచ్చని ఇచ్చిన జడ్జిమెంట్ రాజ్యాంగ విరుద్ధమన్నారు. దళితుల మధ్య విద్వేశాలు సృష్టిస్తూ మాల మాదిగలను విడగొట్టడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. దళితులంతా ఐక్యంగా ఉండి తమ హక్కులను అలాగే రాజ్యాధికారం కోసం పాటుపడాలని వారు పిలుపునిచ్చారు.

**-నూతన కమిటీ ఎన్నిక....:** అనంతరం చెన్నారావుపేట ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొని వారికి నియామక పత్రాలు అందించారు. మండల కన్వీనర్‌గా కడగండ్ల యాకయ్య, కోఆర్డినేటర్లుగా బొల్లెపల్లి మల్లస్వామి, పోతురాజు నర్సయ్య, శీలం శంకర్, సాదు రాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కడగండ్ల అశోక్‌రావు, అశోధ నర్సింగం, పత్రి అశోక్, కారు కరుణాకర్, కంచరదాసు రాజు, కనుకుల శ్రీను, సాలయ్య, బాబు, పత్యం,



## రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జట్టుకు ప్రత్యేక తర్ఫీదు



*పాల్వంచ టౌన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*

ఈ నెల 5,6,7 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాల్లో పాల్గొననున్న క్రీడాకారులుక గత వారం రోజుల నుంచి పాల్వంచ కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రత్యేక తర్ఫీదును ఇస్తున్నారు. ఆయా క్రీడాంశాల్లో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదివారంతో క్యాంపు ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ పాల్గొని రాష్ట్రస్థాయిలో క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు ఐటీడీఏ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, జాతీయ స్థాయిలో క్రీడల్లో పాల్గొనే విధంగా తయారవ్వాలని, 5వ తేదీన జరిగే రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవంలో భద్రాచలం ఐటీడీఏకు అత్యధిక బహుమతులు సాధించేటట్లు కృషి చేయాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఆఫీసర్ బుల్లి గోపాలరావు, ఏఎస్‌వో వెంకటనారాయణ, సీనియర్ ఉపాధ్యాయులు బాల సుబ్రహ్మణ్యం, నగేష్ మోతీలాల్, వెంకన్న, గోపాలరావు, ఏఎస్‌వో నాగేశ్వరరావు, పీడీ హరికృష్ణ, పీఈటీలు వెంకటేశ్వర్లు, క్రీడా పాఠశాల కోచ్‌లు, క్రీడల పాఠశాల డిప్యూటీ వార్డెన్ శంకర్‌లు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ



*పాల్వంచ టౌన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*

కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్‌లో కొత్తగూడెం సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల మహిళల ప్రతిభ కనపర్చారు. 10 కిలో మీటర్ల పరుగుపందెంలో స్వర్ణం, 5 కిలో మీటర్ల పరుగుపందెంలో స్వర్ణం, 1500 కిలోమీటర్ల వరుగుపందెంలో రజతం, 800 మీటర్ల పరుగుపందెంలో రజతం సాధించారు. ఈ నెల 2,3 తేదీల్లో ఖమ్మం జిల్లాలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో జరిగిన కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో విద్యార్థినులు ప్రతిభ కనపర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్‌రూప్సీ రాణి, ఉపాధ్యాయులు, పీడీ స్పందన తదితరులు అభినందించారు.

## 9న అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

*నల్లబెల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త*

నవంబర్ 9న మేడపల్లిలో జరుగు అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు. భారత విప్లవోద్యమంఒల నాటి వసంత మేఘ గర్జన కాలం నుండి నేటి వరకు ఒక నూతన సమాజ లక్ష్య సాధన కోసం జరిగిన పోరులో వేలాది మంది విప్లవ నాయకులు, కార్యకర్తలు తమ యొక్క అమూల్యమైన ప్రాణాలను ఈ నేలతల్లి విముక్తి కోసం తమ వేడి నెత్తురును ఈ నేల తల్లి ఒడిలి చిందించి అమరులైనారని వారి ఆశయాలను గుర్తు చేసుకోవడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహించనున్నట్లు అందులో భాగంగానే నవంబర్ 9న మేడపల్లి ముద్దుబిడ్డలైన విప్లవ విద్యార్థి సంఘ నాయకులు దుస్సా చేరాలు పార్టీ నాయకులు రాయల రమేష్ అఖిల భారత రైతులకు సంఘం జిల్లా నాయకులు మార్తినేని సంపత్‌రావు పాల్గొన్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## బీఎస్పీ పోరాటం వల్లే స్వచ్ఛభారత్ ఆటో డ్రైవర్లకు జీతాలు

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్



*పాల్వంచ టౌన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*

గత నాలుగున్నరేళ్లుగా కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో విధులు నిర్వహించిన పాల్వంచ స్వచ్ఛ భారత్ డ్రైవర్లకు జీతాలు ఇవ్వాలంటూ బీఎస్పీ పార్టీ కొనసాగించిన పోరాటం ఫలితంగానే ప్రభుత్వం వారికి జీతాలు చెల్లించిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ ఆటో డ్రైవర్లకు నెలకు రూ.10 వేలు ప్రభుత్వం జీతాలు మంజూరు చేయడంతో తెలంగాణ ఉద్యమకారులు, పౌర సమాజం ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచలోని వర్తక సంఘం భవనంలో కామేష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛ భారత్ ఆటో డ్రైవర్లు, హెల్పర్ల జీతాల కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని స్పష్టం చేశారు. గత నెల అక్టోబర్‌లో స్వచ్ఛభారత్ ఆటో డ్రైవర్లు, హెల్పర్లతో కలిసి పాల్వంచ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టినట్లు చెప్పారు. అదే విధంగా గత నెల 15వ తేదీన హైదరాబాద్ సీడీఎంఏ డైరెక్టర్ వీపీ గౌతమ్‌ను స్వయంగా కలిసి పాల్వంచలోని స్వచ్ఛభారత్ డ్రైవర్లు, హెల్పర్లు పడుతున్న ఇబ్బందిని వివరించినట్లు తెలిపారు. గత నెల 18న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేయడంతో పాటు వారు పడుతున్న బాధలను ఆయన దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా కొనసాగుతున్న ఈ సమస్య గురించి స్పందించిన ప్రభుత్వం వారికి జీతాలు మంజూరు చేసిందని, కొత్తగూడెం నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జల్లారపు నాగేశ్వరరావు, ఇజ్జగాని రవిగౌడ్, ముత్తయ్య, బొల్లం భాస్కర్, కల్లోజి చంద్రశేఖర్, మురళికృష్ణ, గోపాలకృష్ణ, ఉదయ్, ప్రదీప్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు



*పాల్వంచ టౌన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచే పరిసర గ్రామాల నుంచే కాక జిల్లా నలుమూలల నుంచి, ఇతర జిల్లాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో రజనికుమారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

## ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు చేపట్టిన సిబ్బంది

*చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

ప్రమాదకరంగా ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సిబ్బంది మరమ్మత్తు పనులు చేపట్టారు. మండలంలోని ముగ్దుంపురం గ్రామ తండాలో ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ ఉందంటూ వార్త దినపత్రికలో ఆదివారం కథనం వచ్చిన విషయం తెలిసిందే. దీంతో సంబంధిత విద్యుత్ అధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది వెంటనే తండాకు చేరుకున్నారు. జూనియర్ లైన్మెన్ మధూకర్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తాం

*బోనకల్, నవంబర్ 03, ప్రభాతవార్త*

పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అమరజీవి తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తామని బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బత్తినేని నాగ ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రంలో అమర జీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతినెల మొదటి ఆదివారం మేఘశ్రీ ఆస్పత్రిలో బిపి, షుగర్, కంటి 50వ ప్రత్యేక క్యాంపును ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ 50వ ప్రత్యేక క్యాంపునకు ముఖ్య అతిథిగా బత్తినేని నాగప్రసాదరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. 100 రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన రోగులతో మమాట్లాడి వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వారికి మెరుగైన వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. బిపి, షుగర్, కంటి ప్రత్యేక కానయంపును రూపొందించి మం ల ప్రజలకు మెరుగైన సేవలదించాలనే ప్రతినెలా క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. మండల ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించి పేదల ఆస్పత్రిగా పేరు గాంచిన మేఘశ్రీ హస్పిటల్ వైద్యులను అభినందించారు. ముమ్ముందు మరిన్ని గ్రామాల్లో అన్ని విభాగాల వైద్యులతో వైద్య క్యాంపులను నిర్వహిస్తామని తెలిపారు. ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే క్యాంపులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపులో ప్రముఖ జనరల్ వైద్య నిపుణులు



టి.పవన్ కుమార్, డి.సాయికుమార్‌లు వైద్యసేవలందించగా క్యాంపు సహాయకులు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్‌ఎంపి డబ్ల్యుఏటిఎన్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, యంగల గిరిలు క్యాంపును నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు కొంగర కృష్ణయ్య, బోళ్ల ప్రసాదరావు, టిడిపి నాయకులు గోళ్లపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పన్నుల భారంతో మత విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి ప్రభుత్వం

### - ఇచ్చిన హామీల అమలుచేయని 'రేవంత్'సర్కార్

మధిర, నవంబర్3ప్రభాతవార్త

ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని దేశంలో పేద మద్యతరగతి ప్రజలకు మోయలేని పన్నుల భారాన్ని వేస్తూ, మరోపక్క మతవిద్వేషాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని సిపిఎం పార్టీ రాష్ట్రకమిటి సభ్యుడు పొన్నంవెంకటేశ్వరరావు అన్నారు. పడకంటిమురళి, ఫాతిమాబేగం, పుచ్చకాయలకిశోర్ అధ్యక్షవర్గంగా సిపిఎం పార్టీ మధిర పట్టణ మహాసభ ఆదివారం మడుపల్లి గ్రామంలో నిర్వహించారు. సభప్రారంభానికి ముందు సీనియర్ నాయకుడు రామిశెట్టిరోశయ్య పార్టీపతాకాన్ని ఆవిష్కరించారు. సభకు ముఖ్యఅతిథిగా హాజరైన పొన్నం మాట్లాడుతూ, ప్రభుత్వాలు ఏర్పాటుచేసిన పార్టీలు అధికారంలో లేనప్పుడు ఒకలా, ఉన్నప్పుడు ఒకలా మాట్లాడడం




పరిపాటిగా మారిందన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్ధానాలపై నాన్చుడుధోరణిని అవలంభించిందని, ఇదే రీతిలో ప్రజామద్దతుతో అధికారంలోకి వచ్చినట్లు చెప్పుకుంటున్న కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరుహామీల అమలులో మాటతప్పిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, మహిళలకు పించన్లు, రైతులకు రుణమాఫీ విషయంలో వ్యవహరిస్తున్న తీరు ఆక్షేపనీయంగా పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ది కార్యక్రమాలకు సంబందించి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం చేస్తున్నప్రకటనలు కల్పిస్తున్న ఆశలు అడియాశలు చేయకుండా నిబద్ధతతో కార్యరూపంలోకి తీసుకురావాలని అన్నారు. ప్రజలకోసం పనిచేసేందుకు సిపిఎంపార్టీ ఎప్పుడు ముందుంటుందని, అలాగే అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఉద్యమపోరాటాలు చేసేందుకు కూడా వెనకాదన్నారు. రానున్న స్థానికసంస్థలు, పంచాయితీలు, మున్సిపాలిటీ ఎన్నికలకు పార్టీశ్రేణులను సిద్ధం చేసేందుకు గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేస్తున్నామన్నారు. జిల్లా పార్టీ బాద్యులు చింతలచెరువుకోటేశ్వరరావు, మాదినేనిరమేష్, శీలం నర్సింహారావు, పాపినేనిరామనర్సయ్య, వండువల్లి గ్రావంకార్యదర్శి అప్పలశ్రీనివాసరావు, జక్కులనాగేశ్వరరావు, కాశిన నెవంలయ్య, సిరివేంక్రృష్ణ, భోగ్యంవెంకటేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలి

*ఖానాపురం, నవంబర్ 3, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం సిపిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటనర్సయ్య మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పత్తి పంటకు మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.475 బోనస్ చెల్లించాలని హామీలను అమలు చేయకుండా రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. తెలంగాణలో వర్షాల వలన పత్తి పంట పూర్తిగా దెబ్బతిన్నదని జాతీయ విపత్తు కింద ప్రకటించి పత్తి రైతును ఆదుకోవాలని ఈ ఏడాది పత్తి పంట 70 శాతం దిగుబడి తగ్గిందని, ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. రైతు పెట్టిన పెట్టుబడి కూడా నష్టపోవడం జరిగిందని వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించాలని సిసిఐ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన ప్రైవేటు వ్యాపారస్తులు, దళారులు రైతులకు మోసం చేస్తూ తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా ఉండడం వలన పత్తిలో తేమ శాతం పెరిగిందని వ్యాపారస్తులు పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన అన్ని పంటలకు బోనస్



చెల్లిస్తానని చెప్పి పత్తి పంటకు బోనస్ ఎగవేయడం జరిగిందన్నారు. అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కేవలం సన్న వడ్లకు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. దొడ్డు వడ్లు పండించిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని రైతులను రైతు భరోసా ఇవ్వలేదన్నారు. రుణమాఫీని పూర్తిగా చేయలేదు. రైతు పండించిన పంటలకు బోనస్ ఇవ్వలేదు. కౌలు రైతుకు రైతు భరోసా ఇవ్వలేదు. రైతు కూలీలకు సంవత్సరానికి 12000 ఇవ్వలేదన్నారు. భవిష్యత్తులో రైతు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. రైతులకు అండగా బిఆర్‌ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, బిఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పత్తి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ముఖ్యంగా ప్రభుత్వాని తెలియజేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. వ్యవసాయ అధికారులు గెలిచిన ప్రజాప్రతినిధులు మొద్దు నిద్రలో ఉన్నారన్నారు. రైతుల ఆవేదనను అర్థం చేసుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్‌రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నాగార్జునరెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు ఎస్‌కే మౌలానా, ఎస్‌కే మస్తాన్, జాటోతు బాలునాయక్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అజార్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, బందారపు శ్రీనివాస్, జాటోతు రమేష్, లకావత్ ప్రవీణ్, సొసైటి డైరెక్టర్ ఆబోతు అశోక్, సొంటి లక్ష్మణ్, మాజీ సర్పంచ్‌లు భూక్య వెంకన్న, సుమన్, పోతురాజు కట్టయ్య, సోషల్ మీడియా ఇంచార్జి ముద్దంగుల సంపత్, అంగిరేకుల నాగరాజు, అశోక్‌నగర్, నోముల నరేష్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సిపిఎం మండల కార్యదర్శిగా 'మురళి'

*మధిర,నవంబర్3ప్రభాతవార్త*



సిపిఎం పార్టీ మధిర పట్టణ కార్యదర్శిగా పార్టీ పూర్తికాలసభ్యుడు, సిఐటియు నాయకుడు పడకంటిమురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో జరిగిన పట్టణ మహాసభలో శీలంనర్సింహారావు, పాపినేని రామనర్సయ్య, పల్లికంటివిల్సన్, షేక్‌ఫాతిమాబేగం, పుచ్చకాయల కిశోర్, పల్లపుగోపి, షేక్‌షుకూర్, ఎన్.శ్రీనివాసరావులతో కూడిన 9మంది సభ్యులను ఎన్నుకున్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకునేలా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేస్తానని, పార్టీ బలోపేతంపై దృష్టిసారించి నాయకులు, కార్యకర్తలతో సమన్వయంగా ముందుకు సాగుతానని మురళి తెలిపారు.

## ఇంటింటికి స్టిక్కర్‌లు అంటించిన యంత్రాంగం



*మధిర,నవంబర్3ప్రభాతవార్త*

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 6నుండి చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర ఇంటింటి సర్వేలో బాగంగా ఆదివారం మున్సిపాలిటీపరిధిలో, మండల పరిధిలో ఇంటింటికి స్టిక్కర్‌లను అంటించే కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. తహశీల్దార్ రాళ్ళబండిరాంబాబు, మున్సిపల్ కమీషనర్ రవికుమార్‌లతో పాటు అధికారులు, సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగునంగా సమగ్రసర్వేను నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని వారు తెలిపారు

## కుల గణన పేరుతో మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆరోపణ

*నర్సంపేట, నవంబర్ 3,ప్రభాతవార్త*

ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణన పేరుతో మోసం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నదని నర్సంపేట రూరల్ మండల కమిటీ ఆరోపణ చేశారు. ఆదివారం నర్సంపేట రూరల్ మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం రాజాపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ఎగవేత కోసం కుల గణణ పేరుతో ప్రజలను మోసం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుంది అని ఆయన విమర్శించారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి బీసీ కుల గణన సర్వేపై ప్రజల్లో భమందోళన నెలకున్నాయి అని బీసీలకు రిజర్వేషన్లు పెంచే ఈ సర్వేలో ప్రజల ఆస్తుల వివరాలు సేకరించడం ఎందుకని ప్రశ్నించారు. ప్రజల ఆస్తుల వివరాలు తెలుసుకొని రేషన్ కార్డులను తీసివేసి ప్రభుత్వ పథకాలు ఎగొట్టే ఉద్దేశం కనబడుతుంది అని ఆయన విమర్శించారు. సర్వే ద్వారా ప్రజల యొక్క ఆర్థిక లావాదేవీలు తెలుసుకొని 6 గ్యారంటీల పథకాలను ఎగొట్టే ఉద్దేశం స్పష్టంగా కనబడుతుంది అని అన్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ సర్వేపై స్పష్టమైన హామీ ఇచ్చి ప్రజల్లో ఉన్న అపోహాలను భయందోళనలను తొలగించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇంచార్జిలు మోతే పద్మనాభ రెడ్డి, కోమాళ్ల గోపాల్ రెడ్డి, మంచిక నర్సయ్య త భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

*పినపాక, నవంబర్ 03, ప్రభాతవార్త*

ఏజెన్సీ షెడ్యూల్డు కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఊరూరా చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 8న తహసీల్దార్ కార్యాలయం ముట్టడించనున్నట్టు మండల సమితి కన్వీనర్ జిమ్మిడి సుమన్ తెలిపారు ఆదివారం ఏడూళ్ల బయ్యారం క్రాస్‌రోడ్డులో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాల అభివృద్ధిని గత ప్రభుత్వాలు దశల వారీగా మరిచాయన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ కులాల అభివృద్ధి, హక్కులు సాధించుకోవడమే లక్ష్యంగా ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి పోరాడనుందని



తెలిపారు. జిల్లా యువజన నాయకులు ఎనగంటి కృపాకర్ మాట్లాడుతూ దళితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు సాగు భూములకు, పోడు భూములకు ఆంక్షలు లేకుండా హక్కు పత్రాలు మంజూరు చేయాలన్నారు అంబేద్కర్ అభయ హస్తం పథకంలో నిరుపేదల నిరుద్యోగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఎస్సీ కుల అభివృద్ధే ధ్యేయంగా ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించే తహసీల్దార్ కార్యాలయం ముట్టడించనున్నట్లు తెలిపారు. దళిత సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ కులాల రాష్ట్ర సీనియర్ నాయకులు సోంపెల్లి తిరుపతి, జిల్లా నాయకులు కుమ్మరి వెంకటేశం, కొప్పుల వీరాస్వామి, కాళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*కరకగూడెం,ప్రభాతవార్త:*




మండలంలోని వెంకటాపురం,పద్మాపురం గ్రామాల్లో జిల్లా సహకార మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆదివారం ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ.. దళారులకు రైతులు ధాన్యం విక్రయించ వద్దని జిల్లా సహకార మార్కెటింగ్ శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు..ఏ గ్రేడ్ సన్నరకానికి క్వింటాకు రూ.2,320.కామన్ గ్రేడ్ (దొడ్డు)కు రూ.2,300తో పాటు సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

**గతంలో కేటాయించిన ఇందిరమ్మ**

**ఇళ్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఆదివారం కరకగూడెం మండల రేగళ్ల గ్రామంలో కొమరం మల్లక్క అద్యక్షతన జరిగిన సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి సీపీఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ..గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పూర్తిస్థాయిలో బిల్లుకాక అబ్దిదారులు అప్పు చేసి ఇళ్లను పూర్తిగా నిర్మించుకున్నారని తక్షణమే పెండింగ్ బిల్లులను చెల్లించాలని అన్నారు.ఆదే విదంగా ప్రభుత్వం ఇప్పుడు ఇవ్వాలనుకుంటున్న ఇందిరమ్మ ఇళ్లకు కాంగ్రెస్‌పార్టీ కమిటీలు ఎందుకని ఎద్దేవ చేశారు.క్షేత్ర స్థాయిలో అధికారులతో సర్వే నిర్వహించి నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి రావడం కోసం ఆరు గ్యారంటీలను పావుగా వాడుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడం మరిచిందన్నారు. వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న రూ.1200 ఎప్పుడిస్తారో చెప్పాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ బిల్లుల విషయంలో త్వరలో పార్టీ ఆద్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న,మండల కార్యదర్శి కొమరం కాంతారావు,మండల కమిటీ సభ్యులు చర్ప సత్యం,బిలపాటి శంకరయ్య కణితి రాము, కొవాసి వెంకటేశ్వర్లు తధితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

*అశ్వాపురం, నవంబర్ 03, ప్రభాతవార్త*




అశ్వాపురం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ సమీపంలో మాజీ సర్పంచ్ ఉమాదేవి భర్త చాప ముత్తయ్యకు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో అటుగా వస్తున్న పోలీసు పెట్రోలింగ్ వాహనం సిబ్బంది స్పందించి అతన్ని తమ వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి వైద్య సేవలందించారు. సమయానికి స్పందించి క్షతగాత్రునికి వైద్య సేవలు అందేలా చూసిన పోలీసులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నదీ స్నానాలు చేసే భక్తులు జాగ్రత్తలు పాటించాలి

**సబ్ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్**

*పినపాక, నవంబర్ 03, ప్రభాతవార్త*

కార్తీక మాస పూజలు నిర్వహించుకునే భక్తులు నదీ స్నానాలు ఆచరించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడూళ్ల బయ్యారం సబ్ ఇన్స్‌పెక్టర్ రాజ్‌కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకునే భక్తులు, మాలధారణ స్వాములు మండల పరిధిలోని టి.కొత్తగూడెం, భూపతిరావుపేట, చింతల బయ్యారం, ఇ.బయ్యారం, రాయిగూడెం గ్రామాలకు ఆనుకని ఉన్న గోదావరి వద్ద స్నానాలు ఆచరించే క్రమంలో లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీల స్థానిక అధికారులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, భక్తులు లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు, గుర్తులు పెట్టాలని సూచించారు.

## మెస్‌ఛార్జీల పెంపుపై హర్షం

*అశ్వాపురం, నవంబర్ 03, ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ గురుకులాలకు మెస్, కాస్మోటిక్స్ ఛార్జీల పెంచింది. ఈ మేరకు మిట్టగూడెం గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పెరిగిన మెస్, కాస్మోటిక్స్ ఛార్జీలు వెంటనే అమలు కావడంతో విద్యార్థులు హర్షాతిరేకాల మధ్య ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న, అధ్యాపకులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించే వసతి సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలు అభ్యసించాలని, విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు.

## అమరవీరుల అశయసాధనకు కృషి చేయాలి

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

భూమికోసం, భుక్తి కోసం దేశ విముక్తి కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన అమరుల స్ఫూర్తితో క్రీయాశీలక పోరాటాలు చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు అనురాధ, మండల వెంకన్నలు పిలుపునిచ్చారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఆదివారం రాత్రి ఎన్డీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ రాసూరి యాకన్న స్మారక బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు. భారత విప్లవోద్యంలో ప్రజల కొరకు పోరాడిన వారు ఎందరో తమ ప్రాణాలను తృణ ప్రాయంగా త్యాగం చేసి పేద వర్గాలకు అండగా నిలిచారన్నారు. వారిని స్మరించుకునే లక్ష్యంతోనే సంస్మరణ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెంకటయ్య, నందగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయలేని ఎగవేత సర్కారు

**-తెలంగాణ ప్రజలను మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి**

**-బిజెపి శాసన సభ పక్షనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

*ప్రభాతవార్త- సుబేదారి:*

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎగవేసారని బిజెపి శాసనసభ పక్షనేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ హంటర్ రోడ్డులో బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్‌రెడ్డి, జిల్లా నాయకులు తోపుచర్ల మధుసూదన్‌రావు, కందగట్ల సత్యనారాయణ, నర్మెట్ట శ్రీనివాస్‌రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ 11 నెలల పాలనలో తెలంగాణ ప్రజల్లో ఆనందం కరువైందని అన్ని వర్గాలోనూ చీకటే తప్ప వెలుగు మచ్చుకైనా కానరావడం లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి ఇప్పుడు ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు ఎగవేత రేవంత్‌రెడ్డిగా మారారు. సిఎం చెప్పినట్టు ఆనందం, వెలుగులు వచ్చింది రేవంత్‌రెడ్డి కుటుంబానికి కోటరీకి తప్ప సామాన్యులకు కాదన్నారు. బూటకపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే కాకుండా 11 నెలల పాలన కాలంలో తెలంగాణను భ్రష్టుపట్టించిన తీరును, రాష్ట్రంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రధాని మోదిజీ దేశ ప్రజలకు తెలియజేయడంతో హస్తం పార్టీకి వణుకు పుట్టింది. హైకమాండ్ ఆదేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీజీ చేసిన వాఖ్యలు అవస్తావాలు, అపోహాలంటూ కౌంటర్ ఇవ్వడం తెలంగాణలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను కప్పిపుచ్చే దుర్మార్గపు చర్య అన్నారు. బూటకపు హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు హామీలను అమలు చేయలేక ఎగవేతలు సర్కారుగా మారిందని ముఖ్యమంత్రి పేరును ఇప్పుడు ఎనుముల రేవంత్‌రెడ్డి అని కాకుండ ఎగవేతల రేవర్‌రెడ్డి అని ప్రజలు పిలుచుకుంటున్నారన్నారు.

## నెట్‌బాల్ ఎంపిక పోటీలు ప్రారంభింజిన అజీజ్‌ఖాన్

*ప్రభాతవార్త- సుబేదారి:*

బాలబాలికల నెట్‌బాల్ ఎంపిక పోటీలను ప్రారంభించిన ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్‌ఖాన్. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 7 నుండి 10 వరకు ఆదిలాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. జిల్లా నెట్ బ్యాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్‌కాంత్, రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బిన్ని లక్ష్మణ్, నెట్‌బాల్ జిల్లా సెక్రటరి సూర్యారావు, లిల్లీ ఫ్లైరెన్స్, కార్తీక్, అల్తాఫ్, కోచ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



# కులగణన కోసం ఒక్కపూట బడుల నిర్ణయం వెనక్కితీసుకోవాలి

*మహబూబాబాద్ రూరల్,నవంబర్3,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కులగణన కార్యక్రమం కోసం ప్రభుత్వ పాఠశాలలో ఒక్కపూట తరగతులు నిర్వహించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని టిపిటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం కోరారు. ఆదివారం సంఘం జిల్లా కార్యలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మెనిఫెస్టోలో విద్యారంగానికి, టీచర్లకు ఇచ్చిన హామిలను అమలుచేయకుండా ప్రభుత్వం ఉపాద్యాయులను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెప్పి వాటి ఉనికి లేకుండా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తున్నారని, కులమతాలకు అతీతంగా అందరు పిల్లలు ఒకే పాఠశాలలో చదువుకునేలా కాకుండా ఒకే ఆవరణలో వేరువేరు భవనాల్లో చదువుకునేలా నిర్మించదలిచారని ఆరోపించారు. పిల్లల మనసులను సమీకృతం చేయాల్సిన బాధ్యత వదిలేసి కాంక్రిటు భవనాలను సమీకృతం చేయడం ఎంటని ప్రశ్నించారు. టీచర్లకు వంతులవారిగా సర్వే విధులు కేటాయించి విద్యార్థులకు నష్టం జరుగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐలయ్య, బొల్లం శ్రీనివాస్, సైదుల్‌పాషా, రమేష్, సువర్ణ, సాంబయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నదీ స్నానాలు చేసే భక్తులు జాగ్రత్తలు పాటించాలి

## సబ్‌ఇన్స్‌పెక్టర్ రాజ్ కుమార్

*పినపాక, నవంబర్ 03, ప్రభాతవార్త*

కార్తీక మాస పూజలు నిర్వహించుకునే భక్తులు నదీ స్నానాలు ఆచరించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏడూళ్ల బయ్యారం సబ్ ఇన్స్ పెక్టర్ రాజ్‌కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకునే భక్తులు, మాలధారణ స్వాములు మండల పరిధిలోని టి.కొత్తగూడెం, భూపతిరావుపేట, చింతల బయ్యారం, ఇ.బయ్యారం, రాయిగూడెం గ్రామాలకు ఆనుకని ఉన్న గోదావరి వద్ద స్నానాలు ఆచరించే క్రమంలో లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా ఆయా గ్రామ పంచాయతీల స్థానిక అధికారులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, భక్తులు లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు, గుర్తులు పెట్టాలని సూచించారు.

# మెస్‌ఛార్జీల పెంపుపై హర్షం

*అశ్వాపురం, నవంబర్ 03, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్సీ, ఎస్టీ గురుకులాలకు మెస్, కాస్మోటిక్స్ ఛార్జీల పెంచింది. ఈ మేరకు మిట్టగూడెం గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పెరిగిన మెస్, కాస్మోటిక్స్ ఛార్జీలు వెంటనే అమలు కావడంతో విద్యార్థులు హర్షాతిరేకాల మధ్య ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న, అధ్యాపకులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించే వసతి సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలు అభ్యసించాలని, విద్యాసంస్థలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు.

# రఘుపతి కుటుంబానికి చేయూత

*బయ్యారం,నవంబర్3,ప్రభాతవార్త:*

మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన చిలకబత్తిని రఘుపతి ఇటీవల మరణించగా ఆదివారం కొత్తపేట, గంధంపల్లి గ్రామ ఎలక్ట్రిషియన్ సంఘం సభ్యులు రఘుపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు వారి కుటుంబానికి రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. రాంబాబు, సుధాకర్, వెంకటేశ్వర్లు, రఘుపతి, జగన్, సతీష్, రమేష్, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# లింగస్వామి కుటుంబాన్ని పరామర్శించిన హరిప్రియ



*కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇటీవల పిడుగుపాటుతో మృతి చెందిన చింతల లింగస్వామి,కుమార్తె కావేరి కుటుంబాన్ని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పరామర్శించారు.దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.పిడుగుపాటు ప్రమాదంలో ఒకే కుటుంబంలో తండ్రి, కుమార్తె మృతి చెందటం చాలా బాధాకరమన్నారు.ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు, మండల ఉపాధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, మండల నాయకులు వడియాల కృష్ణరెడ్డి, మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, అజ్మీరా రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యమయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

రామకృష్ణపురంకు చెందిన తాటిపల్లి నర్సింహారావు తండ్రి తాటిపల్లి సత్యమయ్య ఇటీవల మృతి చెందారు.నిర్వహించిన సత్యమయ్య దశదిన కర్మలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల నాయకులు అజ్మీరా రాజునాయక్, అజ్మీర బన్సీ, భూక్యా హేమ్లా, కన్నమాల రాంబాబు, ఆంగోత్ రాందాస్, మంచాల వెంకన్న,అజ్మీరా రమేష్, ముప్పాళ్ళ రాము తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి పిహెచ్‌సీకి బైక్ అంబులెన్స్

*కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*



కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భద్రాచలం ఐటీడీఏ ద్వారా బైక్ అంబులెన్స్‌ను పంపించడం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన తెలిపారు.పీహెచ్‌సీ సమయంలో అత్యవసర పరిస్దితులలో ప్రథమ చికిత్స అందించేందుకై ఈ అంబులెన్స్‌ను వినియోగించడం జరుగుతుందని డాక్టర్ తెలిపారు.

# సర్వేపై ఎన్యుమరేటర్లు అవగాహన అలవర్చుకోవాలి...



*కామేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే పై సంపూర్ణ అవగాహన అలవర్చుకోవాలని తహాశీల్దార్ సీహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎంఈవో జి.వెంకట్ ఎన్యుమరేటర్లను కోరారు.సర్వే నిర్వహణ పై కామేపల్లి రైతు వేదికలో ఎన్యుమరేటర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు.3రోజుల పాటు మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి గృహాలను గుర్తించేందుకై స్టిక్కర్లను అంటించడం జరుగుతుందని, 7వ,తేదీన సిబ్బందికి శిక్షణ ఉంటుందని, 8 నుండి మండలంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమవుతుందని తెలిపారు.సర్వే నిర్వహణలో ఎటువంటి లోటుపాటు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.సర్వే నిర్వాహకులకు ప్రజలు సహకరించాలని అన్నారు.ఈ అవగాహన సదస్సులో ఏపీఎం కట్ట సురేంద్రబాబు, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, డిఎల్‌పీవో, ఎస్‌జిటీ టీచర్లు, మండల పరిషత్ సూపరిండెంట్ టి.నరేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 03:*

టేకులపల్లి మండలంలో సీసీఐ కోసుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పత్తి కోసుగోలు చేయాలని క్వింటాకు 8వేలు గిట్టుబాటు ధర ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమీటి సభ్యులు ఎజే రమేష్, రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలంలో ఆదివారం అందుగులగూడెం మండల కమీటి సమావేశంలో వారు మాట్లాడారు...మండలంలో రైతులకు గిట్టుబాటు ధర లేకుండా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తేమ శాతం పేరుతో తక్కువ ధరకు రైతుల వద్ద దళారులు కనుగోలు చేస్తున్నారని అన్నారు. పదివేలు ఎకరాలనికి పత్తి పంట పండిస్తున్నారని అన్నారు. సీసీఐ కోనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఈ సం సరసింహారావు, మండల కమీటి సభ్యులు కడుదుల వీరన్న , పూనెం స్వామి, కుంబస్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సావిత్రి, దనసర వీరాస్వామి, పాల్గొన్నారు.

# రగ్ జోళ్ యాత్రను జయప్రదం చేయండి



*టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 03:*

ఈనెల 26న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని సేవలాల్ టెంపుల్ నుంచి ప్రారంభం అవుతున్న రగ్ జోళ్ యాత్రను జయప్రదం చేయాలని సెవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల కేంద్రంలో ఆదివారం జరిగన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో ఈ యాత్ర 9జిల్లాలలో మొదటి విడతగా జరుగుతుందని, తొమ్మిది జిల్లాల లంబాడ సోదరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కేంద్రంలో సేవలాల్ టెంపుల్ వద్దకు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన వ్యవస్థపక అధ్యక్షులు ధరవాత్ ప్రేమ్‌చంద్ నాయక్, జిల్లా అధ్యక్షులు ధరవత్ సురేష్‌నాయక్, నూతన కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. జిల్లా కోశాధికారి లాలునాయక్, టేకులపల్లి మండల అధ్యక్షులు బానోత్ కిషన్, యువసేన అధ్యక్షులు జబ్బర్ సింగ్, సేవలాల్ సేన నాయకులు భూక్య నవీన్, గణేష్ పూజరి, వీన్న, వినోద్, సుజాత్ బాయ్, గణేష్, గునోత్ రావ్,లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి రథోత్, భూక్య శ్రీనునాయక్, పుణ్య నాయక్, జర్పుల రాంచందర్‌నాయక్, జర్పుల మంగీలాల్, బోడ రమేష్, వెంకటేష్ నాయక్, ఇల్లందు మండల అధ్యక్షులు వాంకుడోత్ రమేష్, పాల్వంచ మండల అధ్యక్షులు పవన్‌కళ్యాణ్, కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండల బోడ బాలునాయక్, పాల్గొన్నారు.

# గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

*కురవి,నవంబర్3,ప్రభాతవార్త:*

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5న ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ధర్మనాయక్ స్ఫూర్తితో నిరంతరం పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశాల్లో దేవానాయక్, తిరుపతి, శ్రీరామ్, రమేష్, సీతారాం, రాజు, అచ్చమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# భూసారా యాజమాన్యంతోనే సుస్థిరమైన దిగుబడులు

*దమ్మపేట,ఏజెన్సీ, ప్రభాతవార్త ;*

జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసా కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఎం. రాంప్రసాద్ మాట్లాడుతూ భూసారా పరీక్షలకు మట్టి నమూనా సేకరణ, పరీక్షా ఫలితాల విశ్లేషణ, భూసార ఫలితాల ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రతల గురించి వివరించారు. అదేవిధంగా పంటలలో పోషకలో పలక్షణాలను, నివారణ చర్యలు, సమస్యాత్మక



భూములగురించి వివరించారు. అనంతరం వ్యవసాయ కళాశాల చివరి సంవత్సర విద్యార్థులు మల్లారం గ్రామంలోని పంట పొలాల నుండి మట్టినమూనాలను సేకరించారు. గ్రామంలోని పంట పొలాలను సందర్శించి సాగులో ఎదురవుతున్న సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ పి. రెడ్డి ప్రియ మాట్లాడుతూ వివిధ పంటలలో జీవన ఎరువులు వాడకం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు, వాద్యార్డులకు వివరించారు. మరో శాస్త్రవేత్త టి. శ్రావణ్ కమార్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞనం, వడకం వల్ల కలిగే ప్రయోజనలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లారం రైతులతో పాటు అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

**- పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ విద్యార్థుల మెస్ ఛార్జీలకు ఒక్క రూపాయి పెంచలే..**

**- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**

*హుజూర్‌నగర్, హుజూర్‌నగర్‌టౌన్ ప్రభాతవార్త*

భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న ఘ నత కాంగ్రెస్





ప్రభుత్వందేనని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో నిర్మించనున్న ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు మంత్రులు ఉత ్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి రూ.70 కోట్లు కేటాయిస్తే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అభివృద్ ్ధకి ఏటా రూ.5 వేల కోట్లు కేటాయించి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నిరుపేద పిల్లలకు ఉచిత విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణవిద్యార్థులు విద్యాపరంగా రాణించి ప్రపంచ స్థాయిలో ఇతర దేశాల విద్యార్థులకు పోటీగా నిలిచేందుకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో అన్ని రకాల వసతులను కల్పించి విద్యార్థుల విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసు ్తందన్నారు. సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదివే విద్యార్డులకు మెస్ ఛార్జీలు రూ.950 నుంచి రూ.1330కి, హైస్కూల్ విద్యార్ధులకు రూ.1100 నుండి రూ.1540కి, పిజి విద్యార్థులకు మెస్ ఛార్జీలు రూ.1500 లు ఉండగా వాటిని రూ.2,100లకు పెంచామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్దే లక్ష ్యంగా సిఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులంతా రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకొని అప్పులపాలు చేస్తే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపైసా పేదల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం ఖరు ్చ పెడుతున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి సొరంగ ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ హయాంలో మొత్తం 42 కిలోమీటర్లలో సొరంగమార్గం, 32 కి లో మీటర్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తే 10 ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం 10 కిలోమీటర్ల పనుల్లో ఒక కిలో మీటర్ కూడా పూర్తి చేయలేని అసమర్దులని



విమర్శించా రు. 20 నెలల్లో ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గం పూర్తి చేస్తామని హామీ ఇచా ్చరు. భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్స వానికి విచ్చేసిన డిపూ ్యటి సిఎం భట్టి విక్రమార్కకు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సన్న వడ్లకు ఇప్పుడు అందిస్తున్న ధర రూ.2,320కు అదనంగా త్వరలోనే రూ. 500ల బోనస్ అందించి చివరి గింజ వరకు ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు. సంక్రాంతి పండుగ నుంచి రాష్ట్రంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ము ందుకు తీసుకు వెళుతున్నామనే విషయం ప్రజలు గమనించాలని కోరారు. నియోజకవర్గ ప్రజలే తమ బిడ్డలని, తమను ఆదరిస్తున్న కోదాడ, హుజూర్‌నగర్ నియో జకవర్గ ప్రజలకు అభివృద్ధిని కానుకగా అందిస్తానన్నారు. సినిమాటోగ్రఫీ, రోడ్లు, భవనాలశాఖ మంత్రి



కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు రహదారి నిరా ్మణంలో భాగంగా డబల్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు, జడ్పీ సిఈవో అప్పారావు, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్,



తహసిల్దార్ బ ండ కవిత, ఎంపిడివో సరోజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపిలు కటకం ఆశ రమేష్, పైడిమర్రి రంగనాథ్, గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, ఆరెపురి నారాయణ, బాణోతు శ్రీనివాస్, నాయకులు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం డిసెంబర్ నాటికి పూర్తి చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించనున్న సింగిల్ బెడ్‌రూం 2,160 ఇందిరమ్మ ఇండ్ల పునర్ నిర్మాణం డిసెంబర్ చివరికి పూర్తి చేయాలని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క,. సినిమాటోగ్రఫీ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఫణిగిరి గట్టు వద్ద ఉన్న మోడల్ కాలనీ, సింగిల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి మాట్లాడుతూ నూతన సంవత్సర కానుకగా పేదలకు సింగిల్ బెడ్‌రూం ఇండ్లు అందిస్తామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ పార్టీలకతీతంగా సొంత గృహాలు అందించి పేదల రుణం తీర్చుకుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గెల్లి అర్చన రవి, కోతి సంపత్‌రెడ్డి, త న్నీరు మల్లికార్జున్, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, సుంకరి శివరాయాదవ్, వల్లపుదాసు కృష్ణ, సైదామేస్త్రీ పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## రైతులను,మహిళలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే మెచ్చా



*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,3,ప్రభాతవార్త*

;తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది యేడ్ల పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేసినఘనత మాజీముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వనిదని కాని నేడు పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగలతో పాటు రైతులను, మహిళలను మోసం చేస్తుందని అశ్వరావు పేట బిఆర్ఎస్ ఇన్‌చార్జ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అన్నారు. ఆదివారం దమ్మపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం లో ఆయన మాటాడ్లుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కల్లలోనే వరి దాన్యం కొనుగొలు చేసి రైతును కంటికి రెప్పలా కాపాడుకున్నామన్నారు. కాని నేడు ఆ పరిస్థతులు లేవని రైతులు దగ్గర వరి దాన్యం కోనుగొలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని వెంటనే రైతుల వద్ద వరి దాన్యం కొనుగోలు చేయలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, మహిళలకు 2500, విద్యార్ధినిలకు స్కూటర్‌పంపిణి, ఇందిరమ్మ ఇళ్ళు, వంటి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హమీలు అమలు చేయని పక్షంలో అమలు చేసేంత వరకు అన్ని నియోజక వర్గలలో బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హమీలు అమలు చేసె వరకు వదిలేదని హెచ్చారించారు. పామాయిల్ టన్నుకు 20 వేలకు పైగా మాప్రభుత్వంలో ఇచ్చమని గుర్తుచేశారు. ఆధికారం చేపట్టి సంవత్సర కాలం కావోస్తున్నా ఇంత వరకు తన హయంలో తీసుకొచ్చిన పనులు పూర్తి చేయలేక పోయారని ఎద్దేవాచేశారు. అలిమిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అన్ని రకలుగా మోసం చేస్తుందన్నారు. అభివృద్ధి అంటే ప్రతి పక్షాలపై తప్పుడు కేసులు పెట్టటం కాదని హితవు పలికారు. ఇక నైన ప్రభుత్వం హమీలు అమలుపై దష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సోసైటి చైర్మన్ రావు జోగేశ్వరావు, కార్యదర్శి దొడ్డా ప్రసాద్, దారా యుగంధర్, సోయం వీరభద్రం, బుడే, రావుల శ్రీను, యేసు, అబ్దుల్ జిన్నా, పాకనాటి శ్రీను, గాజుపోయిన శ్రీను బిఆర్ఎస్ కాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## సేవాదళ్ మండల అధ్యక్షుడిగా సర్వేశ్వరావు



*దమ్మపేట,ఏజెన్సీ,నవంబర్,3,ప్రభాతవార్త*

;సేవాదళ్ మండల అధ్యక్షుడిగా దమ్మపేట గ్రామానికి చెందిన గట్ల సర్వేశ్వరావుని ఎన్నికయ్యరు. శనివారం దమ్మపేట వినయక ఫక్షన్ హాల్‌లో సేవాదళ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమావేశం నిర్వహిచారు. ఈ సమావేశంలో మండల కేంద్రనికి చెందిన సేవాదళ్ అధ్యక్ష కార్యదర్శులుగా అధ్యక్షుడిగా గట్ల సర్వేశ్వరావు, కార్యదర్శులుగా ఉలవల రాములు, శంకరదారి అయ్యప్పలను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్బంగా తమను సేవాదళ్ సభ్యులుగా ఎన్నుకున్నందుకు జిల్లా సేవదళ్ సభ్యులకు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కారేపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త :**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రైతును రుణమాఫీ పేరుతో మోసం చేసిందని రుణమాఫీ పై కేసీఆర్ మాయ మాటలు చెప్పిందని, రూ. లక్ష ఒకేసారి మాఫీ చేసి ఉంటే బ్యాంకులో రైతు ఖాతాలు యాక్టివేషన్ అయ్యి ఉండి లబ్ధిపొందేవారన్నారు. దఫాల వారీగా రైతులకు మాఫీ అంటూ వడ్డీలకు వడ్డీలు పడి మొండి బకాయిలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులతో పాటు ప్రభుత్వం పై రూ. 7వేల కోట్లు పెట్టిందని, దానిని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఇచ్చిన 6గ్యారంటీల హామీలు చేస్తుందన్నారు. ఉచిత బస్, విద్యుత్, గ్యాస్ కు రూ. 500లు రైతు పండించిన ధాన్యంకు రూ.



500లు బోనస్, రుణమాఫీ ఇప్పటికే అమలు చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగు అందిస్తానని సీతారామ ప్రాజెక్టుకు రూ. 8వేల కోట్లు ఖర్చు చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వం దానిని పడువ పెట్టి చుక్కనీరు అందించలేదన్నారు. వృధాగా ఉన్న జలాలను కాంగ్రెస్ ప్రభుత్వం సద్వినియోగం చేసి నీటిని వైరా చెరువు నీరు రప్పించిందన్నారు. సింగరేణి మండలానికి సాగునీరు అందించటానికి అన్ని వనరులను వినియోగిస్తానని, సీతారామ ప్రాజెక్టు బుగ్గవాగును వినియోగించుకొని సాగునీరు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు. డిస్ట్రిబ్యూటర్ ద్వారా జూలూరుపాడు, పాపకోల్లు ప్రాంతంలో టన్నెల్ ఏర్పాటు చేసి నీటిని సింగరేణి మండలానికి వచ్చే ఏర్పాటు చేసి నీటిని సింగరేణి మండలానికి వచ్చే ఏర్పాటు ప్రారంభమైందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రతి రైతు రూ. 500లు బోనస్ అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కే నవీన్‌బాబు, ఎంపీడీవో సురేందర్, తహాశీల్దార్ సంపత్‌కుమార్, ఏవో అశోక్‌కుమార్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్ మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్, కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమూర్తి, తలారి చంద్రప్రకాష్, పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, పెద్దబోయిన ఉమాశంకర్, న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, మేదరి వీరప్రతాఫ్, మల్లెల నాగేశ్వరరావు, ఆలోత్ ఈశ్వరి నందరాజ్, బానోత్ దేవ్లా, గుగులోత్ భీముడు, తోటకూరి రాంబాబు, ధారావత్ భద్రునాయక్, సొందు, బోడా సెత్రాం, ఎండీ యాకూబ్, వాంకుడోత్ గోపాల్ తదతరులు పాల్గొన్నారు.

## చిన్నానాయక్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే

**కారేపల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త :**

సింగరేణి మండలం సూర్యతండా గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ ధారావత్ చిన్నానాయక్ విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... చిన్ననాయక్ ఆశాయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకైన కార్యకర్తగా పాల్గొనడంతో పాటు పార్టీ ప్రణాళికను ప్రజలలోకి తీసుకువెళ్ళిన మంచి వ్యక్తి అని అన్నారు. మాజీ ఎంపీపీ బానోతు దేవలనాయక్ మాట్లాడుతూ... పార్టీ కార్యకలాపాలను విస్తృతంగా పాల్గొనడంతో పాటు కార్యకర్తలను సమాయత్తం చేయడంలో చినన విశేష కృషి చేశాడన్నారు. తనతో ఎల్లప్పుడూ కలిసిమెలసి ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంచి వ్యక్తి అన్నారు. గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందిన ఇప్పటికీ ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి చిన్న నాయక్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలోపార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి, రాందాస్ నాయక్, పార్టీ జిల్లా నాయకులు రామ్మూర్తి బానోత్, ఇమ్మడి



తిరుపతిరావు, గుగులోత్ భీముడు నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, భానోత్ హీరాలాల్, మర్సకట్ల రోశయ్య, మేదరి టోనీ, పేరుపల్లి మాజీ సర్పంచ్ చిన్న సతీమణి, ధరావత్ ఈరి, మాజీ ఎంపీటీసీ పార్వతి, మాజీ సర్పంచ్ హచ్చు, చందావత్ హరిదాస్, ధారావత్ గౌతమ్, చందావత్ రాజు, బానోత్ లక్ష్మణ్, చందావత్ శంకర్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మండల దీక్ష ప్రారంభం

**కారేపల్లి,నవంబర్ 3, ప్రభాతవార్త :**



హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మండల దీక్ష దారుణ కారేపల్లిలో ఆదివారం ప్రారంభమైంది. స్థానిక గంగమ్మతల్లి ఆలయ సమీపంలో సింగరేణి కాలనీ సంస్థ నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లో అయ్యప్ప పీఠాన్ని ఏర్పాటు చేశారు. పూజారి నాగసాయి శర్మ గణపతి దేవుడు, సుబ్రమ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి చిత్రపటాలకు ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాలాదారులకు తల సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పాలిక సారయ్య, కేతుమల్ల శ్రీనివవాస్, సంగు సాయి, తాటికాయల శ్రీను, పాలిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్టైల్ ఫ్లెక్సీ వరల్డ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**కారేపల్లి,నవంబర్ 3, ప్రభాతవార్త :**

కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టైల్ ఫ్లెక్సీ వరల్డ్‌ను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో నూతన సాంకేతిక పరిజ్ఞానానికి తీసుకొని వచ్చినందుకు యజమాని అనిల్‌ను అభినంధించారు. ఈ కార్యక్రమంలో తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, దుగ్గినేని శ్రీనివాసరావు, బబానోతు రాంమూర్తి నాయక్, అడ్డగోడ ఐలయ్య, మేదర వీరపత్రాప్ టోనీ, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు, పెద్దబోయిన ఉమాశంకర్, న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు, మల్లెల నాగేశ్వరరావు, ఆలోత్ ఈశ్వరి నందరాజ్, బానోత్ దేవ్లా, గుగులోత్ బభీములు, తోటకూరి రాంబాబు, ధారావత్ భద్రునాయక్, సొందు, పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే నేటి సమాజం

**కారేపల్లి,నవంబర్ 3, ప్రభాతవార్త :**

భూమి, భుక్తి ఈ దేశ విముక్తి కోసం పోరాడి అమరులైన వీరఉల త్యాగాల ఫలితమే నేటి సమాజమని మాస్‌లైన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆవుల అశోక్ ఆదివారం పేర్కొన్నారు. మాదారం గ్రామం ఎస్టీ కాలనీ సెంటర్ నందు అమరవీరుల సంస్మరణ సభలో మాట్లాడుతూ.... ఈ నెల 1 నుండి 9వరకు సంస్కరణ సభలు జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మాదారంలో ఎస్టీ కాలనీ సెంటర్‌లో పులకాని సత్తిరెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఎర్రజెండా నీడలు పనిచేసే అమరులైనటువంటి నాయకులు, కామ్రేడ్ దొరన్న, బాటన్న, కోటన్న, సూసెన్న, చింతలక్ష్మీ, నంబూరి సీతారామరాజు, డివవి కృష్ణారెడ్డి, ఎల్లన్న, యాదన్న, పాయం లక్ష్మీనారాయణ, సూరపాక లక్ష్మీనారాయణలను స్మరించుకుంటూ సభలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో2పూటల బువ్వ తింటున్నామంటే అమరులు చేసిన త్యాగ ఫలితమే అని వారు కొనియాడారు. కరెంటు సౌకర్యం, నీటి సౌకర్యం వచ్చే వరకు ప్రభుత్వాలతో కొట్లాడి ఏర్పాట్లు చేశారని తెలిపారు. అమరవీరులు చూపిన బాటలో పయనిస్తూ ఎర్రజెండాను మరీంత ఎరుపెక్కించే విధంగా మనమందరం పనిచేయాలని, అలా పనిచేసినప్పుడే మనం అమరవీరులకి ఇచ్చే గౌరవం అని ఆయన అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన సమయం వచ్చిందని వారి ఆశయ సాధన కోసం నిరంతరం విప్లవ బాటలో పేదల రాజ్యం కోసం పోరాటం చేయటమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం మనమందరం కితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోతు తేజనాయక్, గుమ్మడి సందీప్, ఎన్వీ రాకేష్, వేములపల్లి వీరన్న, కోయిల శ్రీనివాసరావు, చీమల నారాయణ, ముక్తి ప్రభాకర్, రామారావు, కోయిల ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## బొర్రా రాజశేఖర్ రూ.10వేలు ఆర్థిక సహాయం



**వైరా, నవంబర్03,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి 7వ వార్డుకు చెందిన మత్స్యకారుడు కాంద్ర కాంతారావు కుమారుడు అయిన కాంద్ర కిరణ్ అనే విద్యార్థి ఈ సంవత్సరం మెడికల్‌లో ర్యాంకు సాధించి కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించాడు. మత్స్యకారుల కుటుంబం నుంచి ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించడంతో మత్స్యకారులందరూ సంతోషంగా వైరా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్‌ని పిలిపించి కిరణ్ ఆర్థిక పరిస్థితి గురించి వివరించి కిరణ్‌కి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ కిరణ్ మంచిగా చదువుకొని డాక్టర్ అయి పేద ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షిస్తూ కిరణ్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో షేక్ రహీం, పోటు మధు, షేక్ సైదులు, షేక్ కుదాన్, షేక్ బాషా, సైదా ఖాన్, షేక్ సలీం, అంబడిపూడి భూషణం, కాంద్ర రాము, షేక్ అక్బర్, షేక్ అజీమ్, షేక్ రహీం, షేక్ కాజా, షేక్ సైదులు, కాంద్ర కాంతారావు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



**వైరా, నవంబర్03,ప్రభాతవార్త:**

వైరా మండలంలో నిధి యుపిఎస్సి ఐటి సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టిట్యూట్, మోక్షిత నిధి ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామోజి ఉప్పలచారి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు విచ్చేసి అందరికి ఆదర్శంతంగా రక్తదానం చేశారు.

అనంతరం మాట్లాడుతూ రామోజి ఉప్పలాచారి వైరా మండలం పరిసర ప్రాంత యువతకు ట్రైనింగ్ ఇస్తూ నిరుద్యోగ నిర్మూలనలో ఎంతో ప్రముఖమైన పాత్ర పోషిస్తున్నారు అని పేర్కొన్నారు. అదేవిధంగా ఎంతోమంది పేద యువతకు ఆర్థిక సహాయం చేస్తూ అనేక సంఘ సేవా కార్యక్రమాలు చేస్తున్న చారి వైరా మండలానికే యువతకు ఎంతో స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని కొనియాడారు. విశిష్ట అతిధిగా ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ కూరపాటి ప్రదీప్ హాజరై మాట్లాడుతూ ఇలాంటి రక్తదాన కార్యక్రమాలు చేయడం పట్ల అభినందించారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి భారీ సంఖ్యలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు లక్ష్మణ్, భాస్కర్, శరత్, సతీష్, సురేష్, భాషా, రాకేష్, నర్సింహారావు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# కల్లూరు సొసైటీపై కలెక్టర్ సీరియస్.. - సీఈఓపై వేటుకు రంగం సిద్ధం...?

- అవినీతిని దాచిపెట్టిన అధికారులా మజాకా..
- సిబ్బంది కమీషన్లపై అధికారులు కక్కుర్తి
- రికార్డులు ట్యాంపరింగ్ నిగ్గు తేల్చండి...

*కల్లూరు, నవంబర్ 03, ప్రభాతవార్త*

కల్లూరు సొసైటీలో జరిగిన పలు అవినీతి అక్రమాలపై పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలపై జిల్లా కలెక్టర్ సీరియస్‌గా ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. రైతులకు నిరంతర సేవలు అందిస్తూ సొసైటీ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం లక్ష్యంగా పనిచేయవల్సిన అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై సమగ్ర విచారణ జరిపేందుకు జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం చేరినట్టు అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. సొసైటీలో జరిగిన పలు అవినీతి ఆరోపణలను బయటికి రావాలంటే 51 ఎంక్వయిరీ వేసి సమగ్ర విచారణ జరిగినట్లయితే సీఈఓపై వేటువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. సొసైటీలో జరుగుతున్న అవకతవకలు, అవినీతిపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందిస్తున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. రెండు, మూడు రోజులలో సొసైటీలో అవినీతి బహిర్గతం అయ్యేందుకు జిల్లా కలెక్టర్ డిసిఓను ఆదేశించే విధంగా చర్యలు ఉంటాయని స్పష్టమవుతోంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని, ఇటు పాలకవర్గాన్ని మోసం చేస్తూ చేసిన అవినీతి ధాన్యం కొనుగోలు ద్వారా వచ్చిన పది శాతం కమీషన్ సుమారు 12 లక్షలు కాజేశారని పలు ఆరోపణలు బహిర్గతం కావడంతో సీఈఓకు ఉచ్చు బిగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అధికారులా మజాకా అన్నట్లుగా ముడుపులకు కక్కుర్తి పడిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం కనపడుతుంది. ప్రతి మూడు నెలలకు సంవత్సరంలో జరిగే ఆడిట్లలో అవినీతి ఆరోపణలపై ఆధారాలు స్పష్టంగా కనబడుతున్న అధికారులు ఎందుకు దాచి పెడుతున్నారో అర్థం కాని పరిస్థితి ఉంది. ఎవరైతే తప్పుడు నివేదికలు సమర్పించి ఆడిట్ నిర్వహించారో వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. అధికారులు వారిని కాపాడుకునే ప్రయత్నంలో ఆడిట్ రిపోర్ట్లలపై సమగ్ర విచారణ ఉన్నది ఉన్నట్లు జిల్లా ఉన్నతాధికారులకు ఇచ్చే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. ఆడిట్ రికార్డుల ప్రకారం 3 నెలలు సంవత్సర కాలంలో జరిగే అధికారులు చేసిన తనిఖీల్లో భాగంగా 2006లో ప్రస్తుత సీఈఓగా ఉన్న బీరవెల్లి శ్రీనివాసరావు సబ్ స్టాఫ్‌గా 2021 వరకు ఉన్నట్లు ఆడిట్ రికార్డులు బహిర్గతం కాబడ్డాయి. ఆడిట్ రిపోర్టుల ఆధారాలతో సహా చేతికందడంతో సీఈఓ అవినీతి బట్టబయలైందని నిగూఢముగా ఉన్న రిపోర్టులు ఎలా బయటికి వచ్చాయని తలలు పట్టుకుంటున్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడన్న సామెతతో ధీమాగా ఉన్నారు సీఈఓ శ్రీనివాసరావు. కానీ తలదన్నే వాడు ఒకడు ఉంటే తాటిని తన్నేవాడు ఒకడుంటాడని అన్న చందంగా డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు అవినీతి అక్రమాలు వెలికితీయడంతో ఇలా అవినీతి అక్రమాలు బయటపడతాయని ఎవరు ఊహించలేదు. గతంలో పనిచేసిన సీఈఓ చారి రాసిన సర్వీసు రికార్డులు సంబంధించిన విషయం బయటకు పోవడంతో ఇప్పుడున్న రికార్డులు ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణ వినిపిస్తుంది. డైరెక్టర్లు, డైలీ వేజ్ సిబ్బంది సొసైటీలో జరిగిన అవినీతి వారి జరిగిన అన్యాయంపై స్పందించడంతో కాసులకు కక్కుర్తి పడిన అధికారులు కూడా ఇరుకులో పడ్డారు. ట్యాంపరింగ్, కమీషన్ సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తుంది అన్న సంకేతాలు వెలువడుతున్నాయి. తమను కాపాడుకునే ప్రయత్నంలో ఇంకా ఎన్ని అడ్డదారులు తొక్కుతారో విచారణ ఉండి ఎలా తప్పించుకోవాలని చూస్తారో వేచి చూడాలి మరి. ఏది ఏమైన కల్లూరు సొసైటీలో జరిగిన అక్రమాలపై తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు అన్న ప్రచారం జోరుగా సాగుతుంది. ఇప్పటికైనా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఆశక్తితో ఎదురుచూస్తున్నారు.

## యశ్వంత్‌కుమార్‌కు ఘన సన్మానం

*పెనుబల్లి, నవంబర్ 03, ప్రభాతవార్త*



మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వర్దిబోయిన యశ్వంత్‌కుమార్ గత నెల 25, 26 తేదీలలో ఉత్తరప్రదేశ్‌లో జరిగిన ఇండియన్ ఫసిఫిక్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ ఐపిఎస్ఎఫ్ నేషనల్ ఫెడరేషన్ కప్‌కు తెలంగాణ ప్రభుత్వం తరపున నాయకత్వం వహించారు. ఈ క్రికెట్ పోటీల్లో యశ్వంత్‌కుమార్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఇందుకు గాను అఖిల భారత యాదవ సంఘం వారు ఖమ్మం యాదవ సంఘం భవనంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, వీర్ల వెంకట వరప్రసాద్, అరుణాధుబాబు తదితర యాదవ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత యశ్వంత్ మాట్లాడుతూ ఇలాంటి పెద్దల దీవెనలు, దాతల సహకారంతో మరిన్ని పథకాలు సాధించగలనని సంతోషం వ్యక్తం చేశారు.

## ఖో ఖో శిక్షణా శిబిరాన్ని సందర్శించిన నీరజా దేవి

*కల్లూరు, నవంబర్ 03, ప్రభాతవార్త*



అండర్ 17 బాలికల ఖో ఖో శిక్షణా శిబిరాన్ని కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి ప్రభాకర్ చౌదరి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని విజయాన్ని ఎలా వరించాలో వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. మంచిగా ఆడి ఖమ్మం జిల్లా జట్టును విజయ పథంలో నడపాలని అభినందించి, ఆశీర్వదించారు.

## భారీ ఎత్తున నిషేదిత గంజాయి పట్టివేత

*కొత్తగూడెం/సుజాతనగర్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*

నిషేధిత గంజాయి మాదక ద్రవ్యాలు రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సుజాతనగర్ ఎస్సై జుబేదా తెలిపారు. ఆదివారం ఉదయం మండలంలోని నాయకులగూడెం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిషేధిత గంజాయిని షిఫ్ట్ కారులో తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు చాకచక్యంగా సుజాతనగర్ ఎస్సై జుబేదా 84 కేజీల నిషేధిత గంజాయిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... సీలేరు అటవీ ప్రాంతం నుంచి గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్న గంజాయిని యాదాద్రి భువనగిరి జిల్లా జహీరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు షిఫ్టుకారులో గంజాయిని తరలిస్తున్నారని సమాచారం మేరకు మా సిబ్బందితో కలిసి పట్టుకున్నామని, కారు డిక్కీ తెరిచి చూడగా సుమారు 84 కేజీల నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులు దగ్గర నుంచి మూడు మొబైల్ ఫోన్‌లను సీజ్




చేయడం జరిగిందని, మరో నలుగురు వ్యక్తులు గంజాయి రవాణాలో పాత్ర ఉందని తెలియగా వారి గురించి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. దొరికిన ఇద్దరూ వ్యక్తులను ఆదివారం జుడీషియల్ కస్టడీకి తరలించడం అయిందని తెలిపారు. సుజాతనగర్ పరిసర ప్రాంతాల్లో అనుమానితులు ఎవరైనా కనపబడ్డ, సుజాతనగర్ పోలీసులకు కాల్ చేయాలని , యువత కూడా ఎటువంటి మాదక ద్రవ్యాలు అలవాట్లకు దూరం ఉండాలని మత్తుకు బానిస అవడం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. చెడు అలవాట్లకు బానిసలు అవ్వకుండా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, యువత కూడా తమ బాధ్యతగా ఇటువంటి మత్తు ద్రవ్యాలను తరలించిన అమ్మడానికి ప్రయత్నించినా మాకు సమాచారం ఇవ్వాలని కోరారు. నిషేధిత వస్తువులను అమ్మిన, కొన్న సేవించినా రవాణా చేసినా అలాంటి వారితో సంబంధాలు ఉన్న అలాంటి వ్యక్తులను సహించేది లేదని, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో ఏఎస్సై బి.వెంకటేశ్వర్లు, హెచ్‌సీ వెంకటేశ్వర్లు, పీసీ రమేష్, నరేష్‌లు పాల్గొన్నారు.

## తల్లాడ మండల ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ



*తల్లాడ, నవంబర్ 03, ప్రభాతవార్త*

తల్లాడ మండల ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం నారాయణపురం గ్రామంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో అధ్యక్షునిగా ఎక్కిరాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కన్నెపోగు సురేష్, అధికార ప్రతినిధిగా ఆదూరి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా వైద్దా, ప్రచార కార్యదర్శిగా కత్తి శివ, రఘు, శివ, ఎక్కిరాల శ్రీను తదితరులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

## రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించండి

*రుద్రంపూర్, నవంబర్ 3 - ప్రభాతవార్త:*

మండలంలోని 4 ఇంక్లైన్ పంచాయతీ నుంచి ధన్వాద్ పంచాయతీకి వెళ్లే రహదారికి ఇరువైపులా ఏపుగా పిచ్చిమొక్కలు, తుమ్మ చెట్లు పెరిగాయి. దీంతో అటుగా వెళ్లే ప్రజలు, వాహనదారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముళ్ల పొదలు అడ్డుగా ఉండటంతో రోడ్డుని ఇరువైపులా కమ్మేశాయి. ఎదురుగా వచ్చే వాహనాలను సరిగా గుర్తించలేక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, అసలు రోడ్డుపై ఎదురుగా ఒక ట్రాక్టర్ కానీ, ఆటో కానీ వస్తే పక్కకు తప్పుకునేందుకు కూడా వీలు పడకుండా పిచ్చిమొక్కలు పెరిగాయని, వెంటనే పంచాయతీ అధికారులు శుభ్రం చేయించాలని ఇరు పంచాయతీల ప్రజలు కోరుతున్నారు.



## ఏడు క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత



*తల్లాడ, నవంబర్ 03, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని తల్లాడ గిర్దావర్ ఎం. భాస్కర్ స్వాధీనం చేసుకుని 6ఏ కేసు నమోదు చేశారు. ఓ ఇంట్లో అక్రమంగా బియ్యం నిల్వ ఉన్నాయనే రెవెన్యూ అధికారులకు సమాచారం రావడంతో తహశీల్దార్ ఆదేశాల మేరకు గిర్దావర్ ఆ ఇంటికి వెళ్లి బియ్యాన్ని స్వాధీనం చేసుకుని రేగళ్ల శ్రీనుపై 6ఏ కేసు నమోదు చేశారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విఫ్

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

ఈనెల 8వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి దర్శనం పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ కొనసాగడం గొప్పవిషయం



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

సింగరేణి పాఠశాల ఇల్లెందులో ఇల్లెందు సౌట్స్ అండ్ గైడ్స్ ద్వితీయ సోపాన టెస్టింగ్ క్యాంప్ నిర్వహన కార్యక్రమాన్ని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ప్రారంభించారు. ఆదివారం జేకే కాలనీలోని సిఈఆర్ క్లబ్ నందు ఈ నెల 03నుంచి 05 వతేదీ వరకు మూడు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో బాగంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో కలర్ అండ్ బ్యాండ్ పార్టీతో జీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జెండాను ఎగరవేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ లో ఉండే విద్యార్థులకు దేశభక్తితో పాటు క్రమశిక్షణ, సేవాగుణం అలవాటు అవుతుందని అన్నారు. సదా సమాజసేవలో ఉంటాం అనే నినాదం ఈ పతకాలపై ఉంటుందని అన్నారు. ఈ ఉద్యమంలో విద్యార్థులంతరూ స్వచ్ఛందంగా చేరాలని అన్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని జీఎం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, స్కౌట్స్ టీచర్ సంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు అమూల్యమైనవి



*గుండాల, ప్రభాతవార్త:*

ఎటువంటి లాభాపేక్ష లేకుండా సమాజంలోని పేదలకు సేవ చేద్దాని గుండాల సిఐ రవిందర్ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రాణిక్ హీలింగ్‌ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ సభ్యులు కరకగూడెం, గ్రామాణ వైద్యులు షేక్ సోందుపాషా సహకారంతో గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవిరామారం గ్రామంలో ప్రజలకు దోమతెరలను అందజేశారు. గ్రామస్తులతో పాటుగా వలస ఆదివాసీలతో కలిపి మొత్తం 50దోమతెరలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని కలిగి ఉండాలని అన్నారు. దోమ తెరలను ప్రజలు విదిగా వాడి ఆరోగ్యంను కాపాడుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు అసాంఘీక శక్తులకు సహకరించవద్దని ఏ సమస్యైన పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు చాంద్‌పాషా మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజల అవసరాలను గుర్తించి మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ వసీం, అక్రం, పోలీసులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో ప్రముఖులు

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని ఆదివారం రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి ఎల్.నర్సింహారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లను గావించారు. అనంతరం శాలువాతో సన్మానించి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ప్రభాకర్ రెడ్డి

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో ఇటీవవల అనారోగ్యంతో మృతి చెందిన పుల్లెంల భాస్కర్ దశదినకర్మకు వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి రూ.5వేలను స్థానిక నాయకుల సహాయంతో మృతుని కుటుంబానికి అందజేశారు.

## నేడు కాంగ్రెస్ నాయకులతో పొంగులేటి సమీక్ష సమావేశం

*కూసుమంచి, నవంబర్ 3 (ప్రభాతవార్త) :*

తిరుమలాయపాలెం మండలంలోని అన్నిగ్రామాలలో నెలకొన్న పరిస్థితులపై ఆయా గ్రామాలవారీగా సమీక్ష సమావేశం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్నట్లు ఆదివారం కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబారి దయాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యనాయకులు, కార్యకర్తలు సకాలంలో అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు.

## అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి

*కూసుమంచి, నవంబర్ 3 (ప్రభాతవార్త) :*

రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని, దానికంటే ముందు ప్రతి గ్రామంలో అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తే సహించేది లేదని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగితే సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు తప్పవని తెలియజేశారు.

## ఘనంగా డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఆదివారం అనాసాగరం గ్రామం నందు డివైఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి బొడ్డు మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పతాకాన్ని ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల డివైఎఫ్ఐ అధ్యక్షుడు కణతాల వెంకటేశ్వర్లు, మండల ఇంచార్జ్ గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం, డివైఎఫ్ఐ నాయకులు నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, నున్నా మధుసూదన్‌రావు, భరత్, నవీన్, నర్సింహరావు, బంక మహేష్, సాయి, రాము, జాఫర్, నాగేంద్రబాబు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## 5న ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఈనెల 5వ తేదీన ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేలు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి నేటికీ 11 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని, మహాలక్ష్మి పథకం పేరుతో వమిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రయాణికులు ఎవ్వరు ఆటోలు ఎక్కకపోవడంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవడం చాలా కష్టంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ప్రతినెల ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నెలకు 10వేలు ఇచ్చి ఆదుకోవాలని, రవాణా రంగా కార్మిక కోసం సంక్షేమ ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంట్ బీమా 10 లక్షలు చెల్లించాలని, ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని, 50 సంవత్సరాల పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున ఈనెల 5వ తేదీన ఇందిరాపార్క్ వద్ద ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్(రాణా) ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, సామల శోభన్ బాబు, భూపాల్ రెడ్డి, పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

భక్తరామదాసు సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో ఆదివారం రాజేశ్వరపురం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ నందు నిర్వహించిన ఉచిత వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 150 మంది రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో జనరల్ మెడిసన్ ఎండిలు డాక్టర్ డోగిపర్తి కృష్ణ, డాక్టర్ యాలమూడి కావ్యచంద్, ఆర్థో ఎంఎస్ డాక్టర్ బుగ్గవీటి గౌతం, నేత్ర వైద్య నిపుణులు మచ్చా నేహ, ఇఎన్‌టి స్పెషలిస్టు డాక్టర్ రాజేష్ తదితర వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటి అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల లింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు, వైద్య శిభిరం చైర్మన్ నెల్లూరి వీరబాబు, సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, యలమద్ది లెనిన్, వల్లంచెట్ల భాస్కరరావు, మచ్చ రఘుపతిరావు, పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, నంచర్ల దేవిప్రసాదు, ఏటుకూరి వెంకటరామారావు, గంజికుంట్ల వెంకన్న, బోనగిరి యుగంధర్, పర్చా తిరుపతయ్య, వెంకటాచారి, రేలా నర్సింహరెడ్డి, దేవరశెట్టి లక్ష్మణరావు, ఒరుగంటి నారాయణరావు, జివిరమణగుప్తా, దండా పుల్లయ్య, నల్లమాసు మల్లయ్య, ఆకుతోట మురళి, బండారుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారంలో మంటలలో కాలి వృద్ధుడు మృతి

*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

చెన్నారం గ్రామం లోని పాండవ చెలక కాలనీలో దారుణం జరిగింది. మంటలలో కాలి వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నారం గ్రామంకు చెందిన పగడాల నాగయ్య (70) అనే వృద్ధుడు గ్రామం లోని పాండవ చెలక కాలనీ నందు గత కొంత కాలంగా రేకుల గదిలో నివసిస్తున్నాడని వారు చెప్పారు. తన ఇంట్లో మంచం పైన పడుకుని ఉన్న వృద్ధుడు పగడాల నాగయ్య ప్రమాదవశాత్తు మంటలలో చిక్కుకుని కాలి మృతి చెంది ఉంటాడని స్దానికులు చెబుతున్నారు. ఈ సంఘటన ప్రమాదవశాత్తు జరిగిందా, లేక మరే కారణంతో నైనా జరిగిందా అనేది తెలియాల్సి ఉంది. నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు గణేష్ మృతి

*నేలకొండపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి గ్రామంకు చెందిన రాజపుత్ర గణేష్ (21) అనే యువకుడు బైక్ పై వస్తూ సూర్యాపేట జిల్లా కోదాడ మండలం లోని గుడిబండ రోడ్డు నందు ఆగి ఉన్న లారీని తప్పించబోయి ప్రక్కనే ఉన్న ట్రాక్టర్‌ను డీకొని మృతి చెందడంతో నేలకొండపల్లి లోని మృతుడు రాజపుత్ర గణేష్ నివాసంలో తీవ్ర విషాదచాయలు అలుముకున్నాయి. ఆదివారం మృతుడు రాజపుత్ర గణేష్ అంత్యక్రియలను మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు శోకతప్త హృదయంతో ఘనంగా నిర్వహించారు. దీపావళి పండుగను పురస్కరించుకుని కోదాడ పట్టణం లోని భవానినగర్‌లో ఉంటున్న తన అక్క ఇంటికి పండుగకు రాజపుత్ర గణేష్ వెళ్ళాడని మృతుడి బంధువులు చెప్పారు. తిరిగి శనివారం కోదాడ నుంచి తన స్వగ్రామమైన నేలకొండపల్లికి బైక్ పై వస్తుండగా గుడిబండ రోడ్డు మలుపులో ఆగి ఉన్న లారీని తప్పించబోయి ప్రక్కనే బ్రిక్స్ తయారీలో ఉన్న ట్రాక్టర్‌ను డీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగి మృతి చెందినట్లు వారు చెప్పారు. మృతుడు రాజపుత్ర గణేష్ బావ సత్యరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోదాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు








**- పోటీలను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 3 - ప్రభాతవార్త:**

భద్రాద్రి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందఖని ఆవరణలో ప్రారంభమైన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని మాట్లాడుతూ... పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తాము పరిస్థితుల నుంచి ఎక్కడి నుంచి వచ్చాము అని కాకుండా గెలవాలనే కాంక్ష ఎక్కువగా ఉండాలని, అప్పుడే విజయం సాధించగలరని అన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం పాల్గొనడం వల్ల జీవితంలో చక్కగా స్థిరపడవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడాబి .వృద్ధికి తనవంతుగా కృషి చేయడానికి ఎల్లప్పుడు సిద్దంగా ఉంటానని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**- టీం ఛాంసియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిన అతిధ్య జట్టు**

68వ రాష్ట్రస్థాయి పాఠశాల అండర్ 17 బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆనందఖని ఆవరణలో ఆదివారం ఉదయం ప్రారంభమయ్యాయి. టీం ఛాంపియన్‌షిప్, వ్యక్తిగత అంశాల్లో ఈ పోటీలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నారు. ఈ పోటీల్లో టీం ఛాంపియన్‌సిప్ విభాగంలో ఆతిద్య ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలికల జట్టు తృతీయ స్థానం సాధించింది. బాలుర జట్టు సైతం అద్భుతమైన ప్రతిభ కనపర్చి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. ఆదివారం సాయంత్రం నుంచి వ్యక్తిగత పోటీలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వరచారీ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నరేఉష్ కుమార్‌తో పాటు ఈ పోటీల రాష్ట్ర పరిశీలకులు మామిడి సంతోష్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బట్టు ప్రేంకుమార్, యనమదల వేణుగోపాల్, లక్ష్మయ్య, శేఖర్, స్టెల్లా, రాము, కవితా, సీతాదేవి, సుజాత, నాగలక్ష్మీలు పాల్గొన్నారు.

# భద్రతా బలగాలపై మావోయిస్టుల దాడి

**-ఇద్దరు జవాన్‌లకు తీవ్రగాయాలు**

**-జేగురుగొండ సంతలో ఘటన**

**చర్ల, ప్రభాతవార్త :**





ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా జేగురుగొండ వారపు సంతలో నిత్యావసర వస్తువులు కొనుగోలు చేస్తున్న భద్రతా బలగాలపై మావోయిస్టులు మెరుపుదాడి చేశారు. దాడి ఘటనలో ఇద్దరు జవాన్‌లకు గాయాలయ్యాయి. ఒక్క సారిగా దాడి చేయడంతో ఉలికిపాటుకు గురైన జవాన్‌లు తేరుకుని ప్రతి దాడికి దిగేలోపు మావోలు అక్కడ నుంచి పరారయ్యారు. మావోలు జరిపిన దాడిలో కరటం దేవా సోధి కన్నాలకు తలకు గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరు జవాన్‌లకు హుటాహుటిన జేగురుగొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్యచికిత్స లు అందిస్తున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం భద్రత బలగాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఘటనను సుకుమా ఎస్పీ కిరణ్‌చవాన్ ధృవీకరించారు.

# భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్‌నే

**-పార్టీని క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకుపోదాం**

**-మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేగా**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**





భద్రాచలం మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ .. కాంగ్రెస్ గ్యారంటీలపై క్షేత్రస్థాయిలో ప్రజలను జాగృతపరచాలని, అన్ని రంగాల్లో ఇచ్చిన హామీలు అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ఎటువంటి సందేహం లేకుండా భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ కమిటీ వేసి క్షత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. సమావేశంలో నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ, కోటగిరి ప్రబోధ్‌కుమార్, అకోజు సునీల్‌కుమార్, కోలా రాజు, ఉడతా రమేష్, రేపాక పూర్ణచంద్రరావు, అంబటి కర్రకృష్ణ, పడిసిరి శ్రీనివాసరావు, కొల్లం ప్రేమ్‌కుమార్, బాసిబోయిన మోహన్‌రావు, కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మి, కాపుల సూరిబాబు, అనిల్, ఏడుకొండలు, ప్రసాద్, రమేష్, యువరాజు, నరసింహులు, శివ, గణేష్, నాగరాజు, సలోమి, రాణి, ప్రియాంక, ప్రదీప్, తదితర యువజన విద్యార్థి మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా కనుబుద్ధి దేవా

**దేవాను అభినందించిన పొదెం వీరయ్య**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్‌గా దుమ్ముగూడెం మండలం కే.లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనుబుద్ధి దేవాను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్, సామమోహన్‌రెడ్డి నియామక ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లా కన్వీనర్‌గా కనుబుద్ధి దేవాను నియమించడం పట్ల అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య భద్రాచలంలో జరిగిన ఒక కార్యక్రమంలో కనుబుద్ధి దేవాను శాలువాతో సన్మానించి అభినందించారు. తన నియామకం పట్ల తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామానికి, మండలానికి గడపకు చేరవయ్యేలా కో.ఆర్డినేటర్‌లను నియమించి కాంగ్రెస్ పార్టీ సంక్షేమాలపై ప్రజలకు చేరువయ్యేలా ప్రచారం నిర్వహిస్తామని ఈ సందర్భంగా కనుబుద్ధి దేవా తెలిపారు.

# ఉత్సాహంగా సకల ఉద్యోగుల వన సమారాధన





**వనభోజనాలకు హాజరైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి, తుమ్మల ఎంపీ రఘురాంరెడ్డి**

**ఖమ్మం, నవంబర్ 3, ప్రభాతవార్త:**

సకల ఉద్యోగుల వనసమారాధన కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడితోటలో ఆదివారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టిజిఈజేఏసి) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీకమాస వన సమారాధన ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సకల ఉద్యోగుల కుటుంబసభ్యులు భారీగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఆత్మీయ అతిధులుగా హాజరుకాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, చైర్మన్ మారం జగదీశ్వర్, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాసరావును, వనజీవి రామయ్యలను సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరుపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు ఏ.నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టిజిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టిజిహెచ్‌డబ్ల్యుఓ జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.